అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డీస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 21, జూన్ 2025 హైదరాబాద్ పేజీ: 16 వెల రూ. 6/-

# ఇజ్రాయిల్ దూకుడుపై ఆగ్రహం

## టెహరాన్ సహా పలు నగరాలు, పట్టణాల్లో భారీ ప్రదర్శనలు




అక్షర విజేత,టెహరాన్ :

ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే ముందస్తు దాడులకు పాల్పడిన ఇజ్రాయిల్ తీరును ఖండిస్తూ ఇరాన్ వ్యాప్తంగా శుక్రవారం ప్రదర్శనలు జరిగాయి. వందలు వేల సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చి ఇజ్రాయిల్ పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ సంఘీభావాన్ని ప్రదర్శించారు. రాజధాని నగరం టెహరాన్, తబ్రిజ్, గిలాన్, ఇస్ఫాహన్‌లతో సహా దేశవ్యాప్తంగా పలు పెద్ద, చిన్న నగరాల్లో కనివినీ ఎరుగని రీతిలో భారీ ప్రదర్శనలు జరిగాయి. ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నా వాటిని లెక్కచేయకుండా ఈ ప్రదర్శనలు జరగడం విశేషం. టెహరాన్ యూనివర్శిటీలో శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్ద సంఖ్యలో ప్రజలు ఇరాన్, పాలస్తీనా, హిజ్బుల్లా పతాకాలు చేబూని నినాదాలు చేయడం కనిపించింది. ఇజ్రాయిల్ దాడులను సమర్థవంతంగా తిప్పి కొడుతూ ఇరాన్ ప్రతీకారంతో జరుపుతున్న దాడులను సమర్థిస్తున్నామని వారు నినాదాలు చేశారు. ఇజ్రాయిల్ దాడుల వేళ దేశ ప్రజలంతా సమైక్యంగా వుండాలంటూ ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ పిలుపిచ్చిన నేపథ్యంలో కొంతమంది ఖమేనీ ఫోటోలను కూడా పట్టుకోవడం ప్రదర్శనల్లో కనిపించింది. మరికొంతమంది

# బీహార్‌ను ఆటవిక రాజ్యంగా చేసిన ఘనత కాంగ్రెస్‌దే

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు



అక్షర విజేత, హైదరాబాద్:

పట్నా బీహార్‌ను ఆటవిక రాజ్యంలోని నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారం నాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55వేల కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు.

## భారీగా తగ్గిన బంగారం ధరలు



అక్షర విజేత, హైదరాబాద్:

బంగారం ధరలు భారీగా పడిపోయాయి. నేడు తులం గోల్డ్ ధర రూ. 600 తగ్గింది. తగ్గిన ధరలు కొనుగోలుదారులకు ఊరటనిస్తున్నాయి. హైదరాబాద్ లో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.10,048, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,210 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 550 తగ్గింది. దీంతో రూ. 92,100 వద్ద అమ్ముడవుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 600 తగ్గింది. దీంతో రూ. 1,00,480 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడ, విశాఖ పట్నంలో కూడా ఇదే ధరలు కొనసాగుతున్నాయి.


## ఆడపులికి క్లీంకార పేరు

### ధన్యవాదాలు తెలిపిన మెగా కోడలు



అక్షర విజేత, హైదరాబాద్:

హైదరాబాద్‌లో ఉన్న ఆడపులికి క్లీంకార అనే పేరును అధికారులు నామకరణం చేశారు.. ఈ సందర్భంగా మెగాస్టార్ కోడలు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ బృందానికి ధన్యవాదాలు తెలిపింది. జూలో




# ప్రజలందరికీ సంక్షేమ పథకాలు

- ప్రజా ప్రభుత్వం ఆశయంతో పని చేస్తుంది.
- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రెసిడెంట్ పత్రాలు అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

అక్షరవిజేత,మోమిన్ పేట్ :

సంక్షేమ పథకాలను గడప గడప దగ్గర తీసుకువచ్చే బాధ్యత నాదని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు.శుక్రవారం మోమిన్ పేట్ మండలానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఇందులో భాగంగా మండలానికి చెందిన 312 మంది కీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధి దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని సభాపతి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు.అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు

మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్ధిదారులే ఫోటో తీసి

## ప్రభుత్వ కార్యక్రమాల సాకుతో బీహార్‌లో మోడీ ఎన్నికల ప్రచారం



అక్షర విజేత, హైదరాబాద్:

బీహార్‌ను అభివృద్ధి చేయడానికి ప్రధాని మోడీ రాలేదని, ప్రజల ఓట్ల కోసం వచ్చారని జన సూరజ్ ఫౌండర్ ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. మోడీ లక్ష్యం బీహార్ అభివృద్ధి కాదని, రానున్న ఎన్నికల్లో ఓట్లు సాధించడానికి వస్తున్నారని, అంతేగాని రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు వృద్ధి చేయడానికి కాదన్నారు. పాత వాటినే పునరుద్దరించి..కొత్తగా చేస్తున్నట్లు ప్రధాని మాట్లాడుతున్నారని, "లోకోమోటివ్ ఫ్యాక్టరీ ఇప్పటికే మార్హౌరాలో ఉందని, అది కొత్తదేమి కాదని ఆయన ఆరోపించారు. బీహార్ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ప్రధానమంత్రి విస్మరిస్తున్నారని ఆరోపించారు. మూసివేయబడిన చక్కెర కర్మాగారంపై ప్రధాని మాట్లాడాలన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి నీతా అంబానీ భూరి విరాళం.



# ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏడాది నాలుగు లక్షల యాబై వేల ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్లో 22 వేల 500 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. స్పీకర్ హోదాలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 7000 ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని , మన నియోజకవర్గంలో కూడా స్వంత ఇల్లు లేని పేదలందరికి ఏడాదికి కొంతమందికి చొప్పున అందరికి ఇళ్ళను మంజూరు చేయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఓట్లు వేసిన, వేయనోళ్ళు అనే బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా పేదలకు అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగుంటే అందరికి ఒకేసారి ఇచ్చేవాళ్ళం. కానీ గత ప్రభుత్వం చేసిన 8 లక్షల 20 వేల కోట్ల అప్పులకు మిత్తీలు, అసలు వాయిదాలు కట్టడానికే రాష్ట్ర బడ్జెట్లో సగం పోతుందని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలతో పాటుగా ఇవ్వని హామీలను కూడా చేపట్టడం జరుగుతుందని ఆయన విన్నవించారు. పేదలు తృప్తిగా కడుపు నిండా అన్నం తినాలనే మంచి ఆశయంతో దేశంలోనే మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషర్ షాపుల ద్వారా అందిస్తున్నట్లు సభాపతి తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలలో సన్న బియ్యంతో అన్నం తింటున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం అధికంగా నిధులను కేటాయిస్తుందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన గత 18 నెలల లోనే వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే 25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు అందరు ఆర్ టి సి బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వారు రాష్ట్రంలో యాబై లక్షల పేదల కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా కరంటు సరఫరా అవుతున్నదని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక్క ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. వానాకాలం పంటల సాగుకు రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నా మన్నారు. నిన్నటి వరకు ఐదు ఎకరాల వరకు రైతులకు అందాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విదంగా తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతులకు అందుతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తున ఉన్న భూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటుతో 25 వేల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు అందుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతగిరిని పర్యాటకంగా వెయ్యి కోట్లతో అభివృద్ధి పరచి ఈ ప్రాజెక్టుతో యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు ఆయన పేర్కొన్నారు. ధరణి వల్ల రైతుల బాధలను గ్రహించిన ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. చెరువులను పటిష్ట పరిచేందుకు సర్వేలను నిర్వహించి మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం, ఎంపిడిఓ విజయ లక్ష్మి, తహసిల్దార్ రవీందర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షు డు శంకర్ యాదవ్ నరోత్తం రెడ్డి సుభాష్ గౌడ్ సిరాజ్ దిన్ స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# లక్ష్మీ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం





**అక్షర విజేత, హైదరాబాద్:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం లో శుక్రవారం రోజు నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి గర్భాలయంలో స్వయంభులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం వేళ లో ఆలయ అద్దాల మండపంలో ఆండాళ్ అమ్మవారికి సుగంధం విరుజల్లే ప్రత్యేకమైన పుష్పాలతో అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని ఆలయ అర్చకులు చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృతమైన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మధ్య మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శు క్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.

శ్రీ స్వామివారికి 720 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకొని తమ మొక్కలు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన



అర్చకులు శ్రీధరాచార్యులు, ముఖ్య అర్చకులు మంగళగిరి నరసింహమూర్తి, వేద పండితులు. ఆలయ అధికారులు శంకర్ నాయక్, చంద్రమౌళి, భక్తులు స్థానికులు పాల్గొన్నారు. శుక్రవారం రోజు భక్తులచే వివిధ కైంకర్యాల రూపాల్లో 17,13,328/- ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో వెంకట్రావు రావు తెలిపారు

# బీహార్‌ను ఆటవిక రాజ్యంగా చేసిన ఘనత కాంగ్రెస్ దే

**పేదలకు మరిన్ని ఇళ్లు**

పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులని, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని అన్నారు. అందరి కోసం కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు.

ఈ సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పీఎంఏవై-యూ) కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల సాకుతో బీహార్‌లో మోడీ ఎన్నికల ప్రచారం

పదే పదే నెరవేరని వాగ్దానాల కారణంగా బీహార్ జనాలు సంవత్సరాలుగా భ్రమల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 10-12 ఏండ్లు ప్రకటనలే తప్పా..పనులు జరుగుతాలేవని.. ప్రజలు గమనిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలో ఎక్కువ మొత్తంలో బీహారీలు వలసలు పోతున్నారని మోడీ చెపుతున్నారని, అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం..వలస బాధితులకు ఎందుకు అవకాశాలు కల్పించడంలేదని ప్రశాంత్ కిశోర్ ప్రశ్నించారు. బీహార్ ప్రజలు వలసలు పోకుండా కేంద్రం ఎప్పుడు నివారిస్తుందన్నారు. ఎన్నికలు ఉన్నచోట ప్రభుత్వ కార్యక్రమాల సాకుతో ప్రధాని మోడీ పలుమార్లు బీహార్‌లో పర్యటిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి నీతా అంబానీ భూరి విరాళం

**అక్షర విజేత, హైదరాబాద్:**

నగరంలో ప్రసిద్ధి చెందిన బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ భారీ విరాళం అందజేశారు. ఎల్లమ్మ గుడికి కోటి రూపాయల విరాళం అందించారు నీతా అంబానీ. నేరుగా టెంపుల్ బ్యాంక్ ఖాతాకు విరాళాన్ని ట్రాన్స్‌ఫర్ చేశారు. కాగా, ముఖ్యంగా నగరంలో ఉప్పల్ స్టేడియం లో ముంబై ఇండియన్స్ ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నా సమయంలో నీతా అంబానీ అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇలా ఈ ఏడాది ఏప్రిల్ 23న నీతా అంబానీ తల్లి పూర్ణిమ దలాల్, సోదరి మమతా దలాల్తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ సమయంలో వారు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) కృష్ణ వారికి ఆలయ ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. దేవస్థానం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని ఆయన వారిని కోరారు. అప్పటి ఈవో విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన నీతా ఇప్పుడు కోటి రూపాయలను విరాళంగా అందించారు. త్వరలో ఆషాడ మాసం రానుంది. భాగ్యనగరం బోనాలు సంబరాలకు రెడీ అవుతోంది. ఈ నేపధ్యంలో బల్కంపేట అమ్మవారి ఆలయం కూడా ముస్తాబవుతుంది. నీతా అంబానీ కోటి రూపాయల విరాళం బుధవారం రోజున దేవస్థానం బ్యాంక్ ఖాతాలో జమ అయింది. ఈ విరాళం సొమ్ము మొత్తనాన్ని బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి.. దానిపై వచ్చే వడ్డీతో భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేస్తామన్న ప్రస్తుత ఈఓ మహేందర్‌గౌడ్ చెప్పారు.

# ఆడపులికి క్లీంకార పేరు ధన్యవాదాలు తెలిపిన మెగా కోడలు

ఉన్న ఒక ఆడపులికి తన కూతురి పేరు క్లీంకార అని పెట్టడంపై తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తన సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్ట్ పెట్టింది. ఒక సంవత్సరం క్రితం, అది కేవలం ఒక చిన్న పులి పిల్ల. కానీ ఈ రోజు అల్లరి చేసే ఆడపులిగా మారింది. నా కూతురు క్లీంకార పేరునే ఈ పులి కి పెట్టడం చాలా సంతోషంగా ఉంది. ఈ విధంగా ప్రేమాభిమానాలు చూపించిన నెహ్రూ జూలాజికల్ పార్క్ బృందానికి ధన్యవాదాలు. వన్యప్రాణులు అడవిలోనే ఉంటాయని మనం నమ్ముతుంటాం. అదేవిధంగా జంతువులను సంరక్షించే ప్రయత్నాలను సైతం మద్దతు తెలుపుతుంటాం. అని ఉపాసన పేర్కొన్నారు. అనంతరం తన కుమార్తె క్లీంకార ఆడపులి క్లీంకాలతో కలిసి దిగిన ఫోటోను ఉపాసన పోస్ట్ చేసింది. కాగా , నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని పులి పిల్లలను ఉపాసన కొణిదెల దత్తత తీసుకుంది. తన కుమార్తె క్లీంకారతో కలిసి జూను సందర్శించిన ఆమె, అక్కడ వివిధ జంతువుల ఎన్‌క్లోజర్లను వీక్షించారు. అనంతరం జూపార్క్ డైరెక్టర్ డా.సునీల్ ఎస్. హిరేమత్‌ను కలిసి పులి పిల్లలను దత్తత తీసుకుంటున్నట్లు తెలియజేశారు. వాటి పోషణకు అవసరమైన నిధులను చెక్కు రూపంలో జూపార్క్ డైరెక్టర్‌కు అందజేశారు.

# ఇజ్రాయిల్ దూకుడుపై ఆగ్రహం



ఈ దాడుల్లో చనిపోయిన కమాండర్ల ఫోటోలను ప్రదిర్శంచా రు. టెహ రాన్ ప్రదర్శనల్లో ఇరాన్ చీఫ్ జస్టిస్ గులామ్ హుస్సేన్, ఐఆర్‌జిసి మాజీ కమాండర్ మేజర్ జనరల్ మహ్మద్ అలీ జఫరీ, పలువురు మంత్రులు, పార్లమెంట్ డిప్యూటీస్పీకర్ ప్రభృతులు పాల్గొన్నారు.

**బాగ్దాద్, బీరుట్‌ల్లో కూడా ప్రదర్శనలు**

ఇరాక్‌లో కూడా ఇరాన్‌కు మద్దతుగా వేలాదిమంది ప్రదర్శనలు చేపట్టారు. బాగ్దాద్‌లోని సదర్ ప్రాంతంలో శుక్రవారం ప్రార్ధనల అనంతరం ప్రజలు అమెరికా, ఇజ్రాయిల్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. విప్లవ నగరంగా పేరుబడిన సదర్ సిటీ బాగ్దాద్‌కు శివారు ప్రాంతంగా వుంది. దక్షిణ బీరుట్ నగరంలో కూడా ఇరాన్ అనుకూల ర్యాలీ జరిగింది.

**వెనిజులాలో**

ప్రపంచ శాంతిని కోరుతూ, ఇరాన్, పాలస్తీనాలకు మద్దతుగా, ఇజ్రాయిల్ వైఖరిని ఖండిస్తూ వెనిజులన్లు గురువారం ప్రదర్శన నిర్వహించారు. వేలాదిమంది కారకస్ వీధుల్లోకి వచ్చి నినదించారు. విదేశీ దురాక్రమణ చర్యలను ఖండిస్తూ వెనిజులా నేతలు, తక్షణమే ఈ యుద్ధాలను ఆపేందుకు అంతర్జాతీయ సమాజం ఏక తాటిపైకి రావాలని కోరారు. పాలక యునైటెడ్ సోషలిస్టు పార్టీ ఆఫ్ వెనిజులా (పిఎస్‌యువి) సెక్రటరీ జనరల్ డిసొడాడో కాబెల్లో ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు. ఆత్మరక్షణ కోసం, తమ భూభాగ రక్షణ కోసం పోరాడే హక్కు ఇరాన్‌కు వుందని అన్నారు. వెనిజులా నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడు జార్జి రొడ్రిగజ్ మాట్లాడుతూ మన చిన్నారులకు అందమైన, ప్రశాంతమైన ప్రపంచాన్ని ఇవ్వాల్సిన అవసరం వుందని అన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# బిసి రిజర్వేషన్లు అమలు తర్వాతే స్థానిక ఎన్నికలు జరగాలి

**కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ హామీని అమలు పరచాలి.**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం**
**వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం వెంటనే కార్యాచరణ చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసనలు, ఆమరణ దీక్షలు సైతం చేపడతామని హెచ్చరించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు బీసీ టైగర్ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై పోరాడతామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయ నిపుణులతో సమావేశం నిర్వహించకపోవడం, అఖిలపక్ష కమిటీ వేసి ఢిల్లీకి తీసుకెళ్లకపోవడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. సంబంధిత అంశాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టేసి జాప్యం చేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కచ్చితంగా కాంగ్రెస్ ఇచ్చిన హామి మేరకు ఎన్నికలకు వెళ్లాలని దీనిపై త్వరలో హామి నెరవేరేలా సంఘం కార్యాచరణ చేపడతామని తెలిపారు.

# జిల్లా ఉత్తమ కార్యదర్శిగా ఎంపికైన ఎన్కతల పంచాయతీ కార్యదర్శి నర్సింహులు

**భవిష్యత్తులో నర్సింలు ఉన్నత స్థానంలో ఉండాలి**
**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పటేల్ శ్రీకాంత్ గౌడ్,**
**మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా అవార్డును అందుకున్న ఎన్కతల పంచాయతీ కార్యదర్శి నరసింహులు మరెన్నో పదవులు అలంకరించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పటేల్ శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ లు అభినందించారు మోమిన్ పేట మండల కేంద్రంలోని ఏజేఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అభినందన సభకు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా నర్సింహులు ప్రజలకు ఎనలేని సేవలు అందించి ప్రజల ఆరాభిమానాలు పొందుతున్నాడని వారు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించి అన్ని గ్రామాల ప్రజలు పాలకవర్గాలు అందరితో కలిసి మెలిసి మెలిగే వాడని పలువురు ప్రశంసించారు. పదవి కాలం ఇంకా ఉన్నందున మరెన్నో పదవులు అలంకరించి ప్రజలకు మరింత సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బంద విష్ణు వర్ధన్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ అరిగే ప్రభాకర్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు డి వెంకట్ డిసిసి కార్యదర్శి మా ణయ్య శనీశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి శ్రీ రాములు అనంతయ్య దళిత అవార్డు గ్రహీత బిచ్చయ్య మహిపాల్ ఎల్లారెడ్డి అంగేరి రామ్ రెడ్డి మండల పరిషత్ సిబ్బంది వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బి ఆర్ ఎస్ కాంగ్రెస్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్స్‌కు పని భారం తగ్గించాలి

**29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి.**
**పారితోషకం లేని పనులు.**
**సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు డిమాండ్**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశ వర్కర్స్ సమ్మెలో పాల్గొంటామని వనపర్తి డిఎంహెచ్ ఓకి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు ,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బుచ్చమ్మ జిల్లా అధ్యక్షురాలు,సునీతలు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి .ఆశ వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు స్థిర కనీస వేతనం నెలకు 26,000గా నిర్వహించాలని డిమాండ్ చేశారు. 45వ మరియు 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం ఆశా వర్కర్లకు పెన్షన్ మరియు ఇతర సామాజిక భద్రత ప్రయోజనాలను కల్పించాలన్నారు. ఆశ వర్కర్లను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లను ఎన్ హెచ్ ఎం ని శాశ్వత ఆరోగ్య కార్యక్రమం గా నిర్ణయించాలన్నారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులు అమలులోకి తేవాలన్నారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు , 20 రోజుల క్యాజువల్ సెలవులు, మరియు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ప్రకటించే వరకు పదవి విరమణ ఉండరాదు అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి లు ఆర్ఎన్ రమేష్. సూర్యవంశం రామ్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ షెడ్లకు అడ్డాగా గగన్ పహాడ్

- గతంలో నోటీస్ ఇచ్చి చేతులు దులుపుకున్న జిహెచ్ఎంసి అధికారులు
- అక్రమ షెడ్ల వైపు కన్నెత్తి చూడని జిహెచ్ఎంసి అధికారులు
- యదేచ్ఛగా అక్రమంగా షెడ్ల నిర్మాణం
- పలు పత్రికల్లో వచ్చిన పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు
- అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలు
- తక్షణమే అక్రమ షెడ్లను తొలగించాలని స్థానిక ప్రజల డిమాండ్



అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ పారిశ్రామిక వాడలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాల షెడ్డులు విచ్చలవిడిగా కొనసాగుతున్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ షెడ్లకు జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు ఇచ్చిన సదరు వ్యక్తులు స్పందించకుండా చకచకా షెడ్ల నిర్మాణాలు చేపడుతూ అధికారులకు సవాలు విసురుతున్న వైనం ఇప్పటికైనా అధికారులు అక్రమ షెడ్ల నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల కే సవాల్ విసురుతూ అధికారుల నోటీసులను బేకాతలు చేస్తూ అక్రమ షెడ్లు నిర్మాణం జరుగుతుంది. అక్రమంగా జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు మౌనం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి నిబంధనలకు అక్రమ నిర్మాణాలు జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. ఇంకా జరుగుతున్న అధికారులు మౌనం వహించడం పట్ల స్థానిక ప్రజలకు అనుమానాలు కలుగుతున్నాయి. పలు పత్రికలో కథనాలు వచ్చిన జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోకపోవడం జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే అక్రమ షెడ్లను పూర్తిగా తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక ప్రజలు కోరుతున్నారు

**రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకయు-**
**రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి.**







అక్షర విజేత ఖమ్మం:-

రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి మయూరి సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా ఎక్స్టెండెడ్ ఎక్స్ క్యూటివ్ సమావేశం సుమారు 300 మంది జిల్లా,అసెంబ్లీ,మండల,కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మన పని మనం చేసుకు పోవాలని పార్టీ తన పని తాను చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిపోతే అయినా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఏ మాత్రం రాజీ పడకుండా అనుకున్న విధముగా అన్ని వాగ్దానాలు అమలు చేసుకుంటూ పోతుందని అన్నారు.

ప్రతిపక్ష పార్టీ అదే పనిగా కాంగ్రెస్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని దాన్ని మనం గ్రామ స్థాయిలో తిప్పి కొట్టాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ మాట్లాడుతూ...రాబోవు లోకల్ బాడీ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజారిటీ తో గెలుపొందేలా కృషి చేయాలని అన్నారు. సీనియర్ల సలహాలు సూచనలతో నూతన కార్యవర్గం ముందుకు పోతున్నదని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మారుమూల ప్రాంతాల్లో కి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.రాబోవు ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పటిష్ఠంగా ఉన్న దగ్గర యువజన కాంగ్రెస్ కే అత్యధిక సీట్లు వచ్చే విధాంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో కోట్లాడదామని అన్నారు.

జిల్లా ఇంచార్జి దీపక్ ప్రజ్ఞ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడానికి యువజన కాంగ్రెస్ ఒక ఫ్లాట్ ఫామ్ వంటిదని అన్నారు. కష్టపడి పని చేసే వారికి పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. యువజన కాంగ్రెస్ లో కొత్త పాత ఏమీ లేదని ఎవరికీ ఏ సాయం కావాలి అన్నా జిల్లా ఇంచార్జీ గా ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.ప్రతి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పని చేసి మీరు చేసిన పని గుర్తు పెట్టుకునేలా చేసుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చేసిన ప్రతి పని దాని ద్వారా రాష్ట్ర నాయకులు తెలిసే విధముగా సర్క్యులేట్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ఖలీల్ పాషా, బెజ్జం గంగాధర్, భానోత్ కొటేష్, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల మహేష్, క్రాంతి,బెల్లంకొండ శరత్,రాధాకృష్ణ, ఉత్తేజ్, భూక్యా భద్రం, కార్తీక్ మరియు అన్ని అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు , యువజన కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య

**ఫిర్యాదుచేసిన కామేపల్లి పోలీసులు పట్టించుకోకపోవడం దారుణం**
**దాడిచేసిన వారిపై అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలి**
**మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్,**
**మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి**



అక్షర విజేత ఖమ్మం:

దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య అని, దాడిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కామెపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో మాదిగ కులానికి చెందిన పేదలైన చిప్పలపల్లి అచ్చయ్య, పిచ్చయ్య అన్నదమ్ములకు 12.30ఎకరాల ఇనాం భూమిని ఇచ్చారు. అందులో కొంత భూమి అమ్ముకోవడం, కొంత ఆక్రమణకు గురికావడం జరిగిందని వారు ఆరోపించారు. అందులో చిప్పలపల్లి శ్రీనివాసరావు తన తండ్రికి ఇచ్చిన 34 కుంటల భూమిని జూన్ 14న ఉదయం 10గంటల సమయంలో బాగుచేసుకుంటుండగా మాదిగోడా మా భూముల పక్కన నీకు భూమి ఎక్కడుందిరా అంటూ పేరుతో నానా భూతులు తిడుతూ.. కులం తక్కవ నా కొడుకుల్లారా అంటూ అగ్రకులానికి చెందిన దమ్మాలపాటి సత్యం, దమ్మాలపాటి అచ్చయ్య, దమ్మాలపాటి చిన్న వెంకన్న, గుజ్జలపుడి రాంబాబు, పంతంగి శ్రీను, వంకాయలపాటి సత్తమయ్య, శివరాత్రి రామారావు, పంతంగి పార్వతి లు చిప్పలపల్లి శ్రీనివాసరావుపై గడ్డపార, కర్రలతో దాడిచేసి కాలు ఇరగ్గొట్టారన్నారు. శ్రీనివాసరావు భయంతో ఇతరుల సాయంలో స్థానిక కామేపల్లి పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం ఫిర్యాదుచేసిన పట్టించుకోలేదన్నారు. సాయంత్రం 6గంటల సమయంలో శ్రీనివాసరావు తమ్ముడు ఆటో డ్రైవర్ చిప్పలపల్లి ఆనందరావును కొట్టారు. మరలా ఫిర్యాదుచేసిన పోలీసులు పట్టించుకోలేదన్నారు. మరుసటి రోజు జూన్ 15న మా వాళ్ళను ఎందుకు కొట్టారని అడిగినందుకు రేణుక, లక్ష్మి, ఈశ్వరమ్మ లను కూడా విచక్షణారహితంగా కర్రలతో మూకుమ్మడిగా దాడిచేస్తూ నానాబూతులు తిట్టుకుంటూ కొట్టారని బాధితులు ఆవేధనను వ్యక్తంచేశారు. జిల్లా అధికారులు విచారణచేసి దాడిచేసి గాయపరిచిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ ఉపకులాల జేఏసి తెలంగాణ అధ్యక్షులు గవరవరపు డేవిడ్ రాజు, దండోరా జిల్లా అధ్యక్షులు దుప్పెల్లి శ్రీను, ఆర్పిఐ పార్టీ రాష్ట్ర నాయకులు నకిరికంటి సంజీవరావు, పరిశాల వెంకన్న, కొండ వెంకన్న, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికల లత, బాధితులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కిడ్నాప్, దొంగతనాన్ని ఛేదించిన నిర్మల్ పోలీసులు

**కిడ్నాప్, దొంగతనానికి పాల్పడిన ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**జిల్లా ఎస్పీ జానకి షర్మిల**




అక్షరవిజేత మామడ:

నిర్మల్ జిల్లా మామడ పోలీస్ స్టేషన్ పరిధిలో పొనకల్ గ్రామంలో చోటు చేసుకున్న కిడ్నాప్, హత్యాయత్నం, దొంగతనం కేసును నిర్మల్ పోలీసులు వేగంగా ఛేదించారు. బాధితుడు చిక్యాల హరీష్ కుమార్ రావు, మాజీ డిసిసిబి డైరెక్టర్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి, హత్యాయత్నం కు ప్రయత్నించి, బెదిరించి నగదు డిమాండ్ చేయడమే కాకుండా ఇంటిలోకి చొరబడి బంగారం, నగదును మరియు వాహనమును దొంగలించిన కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయటం జరిగింది.

**కేసు నేపథ్యం:**

ప్రధాన నిందితుడు షేక్ హైదర్ (వయసు 39, వృత్తి డ్రైవర్, నివాసం: పొన్కల్ గ్రామం) గతంలో ఇతను బాధితుడైన చిక్యాల హరీష్ రావు వద్ద డ్రైవర్ గా పనిచేసేవాడు, ఇతని ప్రవర్తన నచ్చక ఆరు నెలలకే పనిలోనుండి తీసివేయడం జరిగింది. దీనితో షేక్ హైదర్ పగ పెంచుకున్నాడు. అతను తన మిత్రుడు బానాల ప్రిన్స్ తో కలిసి ఈ కుట్రను పన్నాడు. వారి ప్రణాళిక మేరకు బానాల ప్రిన్స్ నివాసం గుంటూరు జిల్లా, తట్టురి రవి నివాసం విజయవాడ, కళకంటి సురేష్ నివాసం విజయవాడ, గూడె కోటేశ్వర రావు నివాసం విజయవాడ, మధుసూదన్ నివాసం పోనకల్ నిందితులుగా ఉన్నారు. కిడ్నాప్‌కు అవసరమైన కత్తులు, తాళ్ళు, మాస్కులు, ప్లాస్టర్లు ముందుగానే సిద్ధం చేసుకున్నారు.

**కిడ్నాప్ ఘటన వివరాలు:**

కిడ్నాప్ కు ముందు నిందితులకు మధుసూదన్(పొన్కల్) అనే వ్యక్తి హరీష్ రావు రాకపోకల వివరాలు తెలియజేస్తూ సహకరించాడు. దీని కోసం రెండు సార్లు రెక్కీ నిర్వహించారు. కిడ్నాప్ కోసం నిందితులు పటాన్ చెరువులో లాంగ్ డ్రైవ్ కోసం అని ఒక షిఫ్ట్ కార్ అద్దెకు తీసుకున్నారు. దానిలో అందరూ పొనకల్ కి చేరుకున్నారు. తేది: 15.06.2025 అర్ధరాత్రి సుమారుగా 1:45 గంటలకు, నిందితులు పొన్కల్ గ్రామంలో ఉన్న ఇంటి పైకప్పు ద్వారా లోపల ప్రవేశించి, అతని చేతులు కాళ్ళు కట్టి, నోరుమూసి బెదిరించారు. బంగారు చైన్, రెండు బంగారు బిళ్ళలు, డైమండ్ ఉంగరం మరియు రూ. ఐదువేల నగదును దొంగలించారు. అనంతరం బాధితుడిని అతని కారు ఇన్నోవా లో కిడ్నాప్ చేసి హైదరాబాద్ వైపు తరలించారు.

**కిడ్నాప్ తరువాత మార్గంలో జరిగిన ఘటనలు:**

బాధితుడిని రెండు కార్లలో 0666 బాధితుని కారు మరియు %ూ 15ఖీఖ% 6442) హైదరాబాద్ వైపునకు తరలించడంలో నిందితులు జాగ్రత్తగా ప్రణాళిక అమలు చేశారు.

కారులో నిందితులు బాధితుడిని కత్తులతో బెదిరిస్తూ, అతని బంధువులకు ఫోన్లు చేయించి రూ. మూడు కోట్లు డిమాండ్ చేశారు.

బాధితుడు హైదరాబాద్ లో ఉన్న బంధువులకు ఫోన్ చేసి డబ్బులు ఇచ్చేలా ఒత్తిడి ఎదుర్కొన్నాడు. నిర్మల్ జిల్లా పరిధిలో నిందితుడు హైదర్ బిజెపి మైనారిటీ మోర్చా కన్వీనర్ గా పనిచేయడం వల్ల అతనిని గుర్తిస్తారు అని ముందుగానే గుర్తించి టోల్ ప్లాజాలు తప్పించే మార్గాల్లో ప్రయాణించారు. మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద కార్ ఫాస్ట్ ట్యాగ్ స్కాన్ కాకపోవడంతో కారును ఆపాల్సి వచ్చింది. అదే సమయంలో బాధితుడు కట్లు విడిపించుకొని నిందితులను తోసి కారులో నుంచి బయటికి దూకి పరారయ్యాడు. దొరికిపోతామన్న భయంతో నిందితులు బాధితుని కారును టోల్ ప్లాజా కు కొద్ది దూరం లో వదిలేసి, వారు కిరాయికి తెచ్చుకున్న మరొక కారులో దోచుకున్న సొత్తు తో పరారయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ స్పందించి కేసును ఛేదించడం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచారు ,ఏఎస్పి నిర్మల్ రాజేష్ మీన ఐపిఎస్ నేతృత్వం లో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞాన సహాయం తో చాక చక్యంగా నాలుగు రోజుల్లోనే నిందుతులని పట్టు కోవటం జరిగింది.

**నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

కిడ్నాప్‌కు వాడిన కార్ (%ూ 15ఖీఖ 6442)

%బంగారు చైన్

బాధితుడి పర్సు

నగదు రూ. 2,000/-

6 సెల్ ఫోన్ లు

రెండు కత్తులు

రెండు ఇంచుల ప్లాస్టర్లు

నిందితులు వదిలివేసిన బాధితుని కారు 01జుఖీ 0666

**ల్లా ఎస్పీ మాట్లాడుతూ..**

ఈ కిడ్నాప్ రాష్ట్రం లో చాలా సంచలనం సృష్టించింది. కిడ్నాప్ ను కేవలం మూడు రోజుల్లో ఛేదించి నిందితులను పట్టుకోవటం జరిగింది. జిల్లా పోలీసులు ప్రజల రక్షణ కోసం కట్టుబడి ఉన్నారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలుంటే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు న్యాయం చేస్తూ, నేరాలపై కఠినంగా వ్యవహరిస్తుంది. ప్రజల సహకారం ఎంతో అవసరం. ఏవైనా అనుమానాస్పద చట్టవిరుద్ధ కార్యకలాపాలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కేసు ఛేదనలో ఏ.ఎస్పీ నిర్మల్ రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు ప్రదీప్, శ్రీనివాస్, లింబాద్రి, శ్రీకాంత్, అశోక్, హెడ్ కానిస్టేబుల్ తాహేర్ ఖాన్,కానిస్టేబుల్స్ రాజేందర్, ముత్యం,సంతోష్,రాజు, సాయి కృష్ణ, ప్రవీణ్ దయాకర్,రమేష్, రాజ్ కుమార్, హోమ్ గార్డులు తక్కన్న,తిరుపతి,రమణ లను టీం లు చాకచక్యంగా పని చేశారు. వీరిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

నిందితుల వివరాలు:

1. షేక్ హైదర్ నివాసం పొన్కల్,
2. బనాల ప్రిన్స్ నివాసం గుంటూరు
3. తట్టురి రవి నివాసం విజయవాడ
4. కళకంటి సురేష్ నివాసం విజయవాడ
5. గూడె కోటేశ్వర రావు నివాసం విజయవాడ
6. మధుసూదన్ పొన్కల్.

# బడిబాట కార్యక్రమం స్పోర్ట్స్ డే తో ముగింపు



అక్షర విజేత,గణపురం:

గణపురం మండలం చేల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బడిబాట ముగింపు కార్యక్రమంలో భాగంగా డీఈఓ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె అశోక్ అధ్యక్షతన స్పోర్ట్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ స్పోర్ట్స్ డే లో భాగంగా జిల్లా యువజన క్రీడా అధికారి చిర్ర రఘు, మండల ఎంఈఓ ఉప్పలయ్య స్థానిక ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల చెల్పూర్ ఫిజికల్ డైరెక్టర్ ఎం సాంబరాజు పాల్గొని ముగింపు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# దాతల సహకారం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**పీడియాట్రిక్ విభాగంలో దాతలతో కలసి పరికరాలను ప్రారంభించిన కలెక్టర్**



వరంగల్/హన్మకొండ

ఎంజీఎం ఆసుపత్రిలో పీడియాట్రిక్ విభాగానికి పరికరాలు అందించిన దాతల సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం యంజీఎం ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగానికి బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్, జనప్రియ సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద 60 లక్షల రూపాయల విలువ చేసే పీడియాట్రిక్ విభాగానికి చఅవసరమయ్యే ఎక్స్ రే, ఈ సీజీ మెషిన్, పారా మానిటర్లు, డబుల్ సర్ఫేస్ ఫోటో థెరపీ వంటి13 వివిధ రకాల పరికరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ తో పాటు పొరుగు రాష్ట్రాలైన చత్తీస్గఢ్ మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ మహాత్మా గాంధీ ఆసుపత్రిలో సి ఎస్ ఆర్ కింద దాతలు అందించిన పరికరాల వల్ల ఎన్ఐసీయూ, ఎస్ ఎన్ సి యు పీడియాట్రిక్ విభాగాలు బలోపేతమై చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు తోడ్పడుతాయని అన్నారు. దాతలు ముందుకు వచ్చి మరింత ఉదారత వహించి ఆసుపత్రికి కావాల్సిన అవసరాలను కల్పించాలని కలెక్టర్ కోరారు. ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు గత సంవత్సరం కాలం నుండి తరచుగా తనిఖీలు చేస్తూ ఆసుపత్రి బలోపేతం, మెరుగుదలకు కృషి చేయడం జరుగుతున్నదని అన్నారు. అనంతరం ఎంజిఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో దాతలకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిలియన్ హార్ట్స్ బ్రీతింగ్ ఫౌండేషన్ కంట్రీ హెడ్ సుధా జిజారియా, జనప్రియ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎండి సతీష్ కుమార్, ఎంజీఎం పర్యవేక్షకులు కిషోర్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్ఎం ఓ లు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి

**మాజీ జడ్పీటిసి మోటపోతుల శివ శంకర్ గౌడ్**



అక్షర విజేత,గణపురం:

టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటరులో మరణించారు. మృతదేహం ఈరోజు ఉదయం స్వంత గ్రామం వేలిశాలకు రాగా విషయం తెలుసుకున్న గణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటిసి మోట మోటపోతుల శివ శంకర్ గౌడ్ వేలిశాల గ్రామానికి వెళ్లి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజర్ల రవి అలియాస్ గణేష్ సోదరుడు అయినటువంటి మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ఐతు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. వారి వెంట గణపురం మండల కేంద్రానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

**పేదింటి కల ఇంద్రమ్మ ఇల్లు.**

**నియోజకవర్గం అభివృద్ధి ప్రత్యేక శ్రద్ధ.**

**బిఆర్ఎస్ పాలనలో అంతా నాశనం.**

**రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమలు, మత్స్య శాఖ మరియు క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్.వాకిటి శ్రీహరి**





అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీలో రాష్ట్రంలో మంత్రి పదవి స్వీకారం చేసిన అనంతరం మక్తల్ నియోజకవర్గం అమరచింతలో శుక్రవారం రాష్ట్ర మంత్రి వాటికి శ్రీహరి ఘన స్వాగతం పలికారు కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు అనంతరం గుడిలో చర్చిలో ప్రత్యేక పూజలు ప్రార్థన నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గజమాల వేసి నివాళులర్పించారు. జడ్పీ స్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా వారి మంజూరు పత్రాలను అందజేశారు అమరచింత మండలంలో 13 గ్రామాలకు గాను 240 ఇండ్లు మంజూరు పత్రాలను అందజేశారు అమరచింత పట్టణానికి 84 ఇండ్లు మంజూరయ్యాయని తెలియజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు ఇచ్చిన హామీ మేరకు అర్హతలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు పంపిణీ చేశామని. నియోజకవర్గంలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు అందజేస్తామని ప్రతి పేజీకి మహిళకు బిడ్డల అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని హామీ ఇచ్చారు నిర్ణీత సమయంలో ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం విడతల ప్రకారం నాలుగు విడతల్లో ఐదు లక్షల రూపాయలు అందచేస్తామని హామీ ఇచ్చారు నాలుగు దశల్లో ఐదు లక్షల ఆర్థిక సాయం అందుతుందని 400 600 చదరపు అడుగుల్లో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కార్యక్రమం కొనసాగుతుందని విడతల వారీగా ప్రతి పేదవారికి ఇంద్ర ఇండ్లు ఇస్తామని మక్తల్ నియోజకవర్గం అమరచింత మండలాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 1000 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు తీసుకువచ్చాను ఇప్పుడు మంత్రిగా మూడేళ్ల సమయం ఉందని పూర్తిస్థాయిలో నియోజకవర్గంలో విద్య వైద్యం రహదారులు గ్రామీణ పట్టణ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు ఇందిరమ్మ ఇండ్లు 45 రోజుల్లో పూర్తి చేసుకోవాలని అప్పుడు ఇందిరమ్మ ఇండ్లలో లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తామని. తెలియజేశారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో ఎవరికీ ఎలాంటి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. అమరచింత పట్టణంలోనే సుమారు 500 ఇండ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు టిఆర్ఎస్ పాలనలో మక్తల్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని. ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని విమర్శించారు కెసిఆర్ మాటలు నమ్మి పేదలు ఆగమయ్యారని అన్నారు టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు నిలువు నీడ లేకుండా చేశారని ఆరోపించారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం అమరచింత ప్రజలకు అండగా నిలుస్తుంది అని చెప్పారు కెసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఇంకా విడుదలవారీగా ప్రతి పేదవారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేస్తామని అన్నారు ఈ క్రమంలోని పలువురు లబ్బిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు వివిధ ప్రజా సంఘాలు కుల సంఘాలు రాష్ట్ర మంత్రిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ మండల పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు మారకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో ఎస్సై రేఖ అశోక్ ఆధ్వర్యంలో మారక ద్రవ్యాల నిర్మూలనకై, ఆన్లైన్ లో జరిగే ఆర్థిక మోసాల పట్ల విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడ%శీ% జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్సై రేఖ అశోక్ మాట్లాడుతూ మత్తును కలిగించే మారక ద్రవ్యాలను వాడకూడదని వాటినివినియోగిస్తే కలిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగాఆర్థిక మోసాలకు కారణమైన అనవసరపు మెసేజ్ లు,వాటి లింకులు ఓపెన్ చేసి రిప్లై ఇస్తే కలిగే ఆర్థిక నష్టాల పట్ల అవగాహనకలిగించారు.ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.తిరుపతి మాట్లాడుతూవిద్యార్థులు తమ పూర్తి సమయాన్ని చదువుకోసం కేటాయించి గొప్ప ప్రయోజకులు కావాలని అందుకోసం ఇలాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని మారక ద్రవ్యాలు వినియోగిస్తే మన శరీరంపై కలిగే దుష్ప్రభావాలను గురించి వివరించడం జరిగింది.

## స్థానిక ఎలక్షన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎలక్షన్లు దొడ్డిదారిన పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రిజర్వేషన్లు అమలు చేయకుండానే ఎలక్షన్లు చేసి వాళ్ల దొరలను నిలబెట్టి గెలిపించుకోవాలని ప్రయత్నం చేస్తుంది. కాబట్టి గ్రామాలలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉంటూ మన వాళ్ళని నిలబెట్టుకుని మన వాళ్ళని గెలిపించుకోవాలని టిడిపి పక్షాన రాష్ట్ర కార్యదర్శి జలమొని రవీందర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎలక్షన్లకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది అనేది అర్థమవుతుంది. మా తెలుగుదేశం పార్టీ తరఫున స్వాగతిస్తున్నాం, కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ పాస్ చేసినామని దాని ద్వారానే ఎలక్షన్లకు వెళ్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఎందుకంటే అసెంబ్లీలో తీర్మానం చేయగానే రిజర్వేషన్ అయిపోయినట్టు కాదు. కమిషన్ ఇంతవరకు అమలు కాలే మరి ఏ విధంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ పాస్ అయినట్టు చెబుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నట్టుగా స్పష్టంగా అర్థమవుతుంది. స్థానిక ఎలక్షన్ లలో గెలవడానికి బిసి రిజర్వేషన్ అస్తంగా మార్చుకొని ఎలక్షన్లకు పోయి గెలవాలనే తప్పుడు ఆలోచనతో ఉన్నట్టు తెలంగాణ ప్రజలకు అర్థం అయిపోయింది. మేము కోరుకునేది ఒకటే తెలుగుదేశం పార్టీ తరఫున మొదట 42 శాతం బీసీల రిజర్వేషన్ కంప్లీట్ చేసి ఎలక్షన్ చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సరైన సమన్యాయం జరుగుతుంది. అనేది మా అభిప్రాయం. అలా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దొడ్డిదారిన ఎలక్షన్లు చేయాలనుకుంటే తెలంగాణ ప్రజలు సరైన బుద్ధి చెప్తారు. గ్రామాలలో గతంలో గెలిచిన పెత్తందారులు గ్రామాలు వదిలి పట్నాలలో చేరి పాలన కొనసాగిస్తున్నారు. ఎలక్షన్లు రాగానే మేమున్నామంటూ గ్రామాలలో చేరి గ్రామాలలో బడుగు బలహీన వర్గాల ప్రజలను మద్యాని, డబ్బులకు ఆశ చూపించి గ్రామాలలో ఉన్న ప్రజలను మోసం చేస్తూ వాళ్ళను తమవైపు తిప్పుకొని ఎలక్షన్లలో నిలబడి గెలిచి మళ్ళీ పట్నాలకు వెళ్లి అక్కడ ఉండి పరిపాలన కొనసాగిస్తున్నారు. ఇది మంచిది కాదు గ్రామాలకు సంబంధించిన అంతవరకు గ్రామాలలో మన బడుగు, బలహీన వర్గాల ప్రజలే ఐక్యం కావాలి. పట్నం నుంచి వచ్చిన దొరల గురించి మర్చిపోవాలి. మన గ్రామంలో ఉన్న మనమే కూర్చుని ఐక్యంగా ఉండి ఒక తాటిపై మాట్లాడుకుని మన వాళ్లను నిలబెట్టుకొని మనము గెలిపించుకొని మనము నాయకులం కావాలి. పరిపాలన మన చేతిలో ఉండాలి దొరల చేతిలో ఉంటే మనము వాళ్లకు జీ హుజూర్ అనే పరిస్థితి మనకు వస్తుంది. కాబట్టి గ్రామాలలో ఉన్న ప్రజలు జాగ్రత్త పడండి. జాగ్రత్తగా ఉండి అందరూ ఏకంకండి మనలో ఒకరిని నాయకుని చేయండి. అప్పుడే మన సత్తా మనమేంటి అనేది ఆ దొరలకు అర్థమవుతుంది రేపు వచ్చే జనరల్ ఎలక్షన్ లో మన వాళ్లకు అవకాశం దక్కుతుంది, వచ్చే జనరల్ ఎలక్షన్ లలో మనమే ఎమ్మెల్యేలను ఎంపీలమవుతాం జాగ్రత్తగా ఆలోచించండి అన్నారు.

## శ్రీ కన్యాదాత సుఖీభవ
## విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

పరిచయ వేదిక నిర్వాహకుడు డా.వలబోజు లక్ష్మీనరసింహ చారి.
కాంటాక్ట్ నంబర్ :8500275922/8522831978.
పరిచయ వేదిక - కైకొండాయిగూడెం
స్టేజి దగ్గర ఇల్లెందు మెయిన్ రోడ్డు ఖమ్మం.

అక్షరవిజేతఖమ్మం:





యావత్ విశ్వబ్రహ్మణ సోదర సోదరీ మణులందరికి నమస్కారిస్తూ తేలియజేయనది ఏమనగా ఈనెల 22 న ఆదివారం రోజున విశ్వబ్రహ్మణ వదూవరులవిహహపరిచయ వేదిక నిర్వహించడం జరుగుతుంది. కావున రెండు రాష్ట్రాల విశ్వబ్రహ్మణ సోదర సోదరీ మణులు ఈ యొక్క అవకాశాన్నీ వినియోగించుకుంటారని మనవి. 'గమనిక : మన ఇంట్లోనే అన్ని ఉంటే పొరిగింటికి వెళ్ళము కదా మన ఇంట్లో ఏదో ఒకటి తక్కువైతేనే పొరిగింటికి వెళ్తాము .మన ఊరిలో పని దోరికి తే పోరుగురుకు ఎందుకు వెళ్తము వెళ్ళము కదా, అలాగే మనకు కావల్సినది ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్ళి తెచ్చుకోవడం ధర్మం అలా ఇష్టం గెలిచినవాళ్ళం అవుతాం మనసుకు నచ్చింది. సాధించిన సంతోషం కలుగుతుంది. అంటే మన ఇంట్లో లేనిది మన ఊరిలో లేనిది మన జిల్లాలో లేనిది మన రాష్ట్రం0లో లేనిది నేను నిర్వహించే చోట మీ ఆదృష్టం పలక వచ్చు అని నా భావము.ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేయ్యడాని గోవా లాంటి ట్రిప్పులకు వెళ్ళడంకంటే జీవీత భాగస్వామిని పరిచయం చేసుకోవాడనికి వివాహ పరిచ వేదికలకు వేల్లడం శుభం. నాదృడ సంకల్పం. నడకకు దూరమైన నన్ని మనుసుకు దూరం కావు మనసు ఉంటే మార్గం ఉంటది కాదా అలాంటివి అన్ని అలాంటి శుభ కర్యక్రమలను దృష్టిలో పెట్టుకొని అన్నారు పెద్దలు ఇక మీ ఇష్టం.రిజిస్ట్రేషన్ పీజు 516/- మాత్రమే.రావాలిఅని అనుకుంటే ప్రతి నిమిషం విలువైనదిగా కనిపిస్తుంది చూసి తరించండి.

## మహిళలకు,చిన్నారులకు అండగా భరోసా కేంద్రాలు

**బాధితులకు తక్షణమే సూచనలు, సలహాలు, సహాయం అందించాలి**
**భరోసా సెంటర్ కల్పిస్తున్న సేవలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**
**'భరోసా' కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే**





అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

మహిళలకు, చిన్నారులకు అండగా భరోసా కేంద్రాలు ఉన్నాయని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అన్నారు. లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ "భరోసా సెంటర్" అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణ పరిధిలోని శ్రీనగర్ కాలనిలో ఉన్న భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సందర్శించి లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్లో కల్పించే న్యాయ సలహాలు, సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు, మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి, పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సి.ఐ నాగేశ్వరరావు, భరోసా కేంద్రం సిబ్బంది ఉన్నారు.

## ఆరోగ్య సమాజానికి యోగా అద్భుత మార్గం

భారతీయ సంస్కృతికి ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చిన యోగా మాజీ ఎంపీ నామ.

అక్షర విజేత ఖమ్మం:



జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. యోగా మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, శారీరకంగా మరియు మానసికంగా సమతుల్యం సాధించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోజువారీ జీవనశైలిలో యోగాసనాలు, ధ్యానం, శ్వాసాభ్యాసాలను అనుసరించడం ద్వారా ఒత్తిడి, ఆందోళనల నుంచి విముక్తి లభిస్తుందని వివరించారు. యోగా వ్యక్తిత్వ వికాసానికి, లోతైన ఆలోచనశక్తి పెంపునకు, శాంతి, సౌఖ్యం, ఐక్యతను అందించే శక్తిమంతమైన సాధనమని అభివర్ణించారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతిరోజూ కనీసం ముప్పై నిమిషాలు యోగా చేయాలని సూచించారు. యువత దీన్ని జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తన దినచర్యలో భాగంగా ప్రతి రోజు యోగా చేస్తానని నామ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో చైతన్యం పెంచేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో యోగా కార్యక్రమాలను ప్రోత్సహించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని నామ ఆకాంక్షించారు.

## ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట..

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**
**మూడపల్లి గ్రామంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం స్థల పరిశీలన**

అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :



ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి మినీ స్టేడియం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు. మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేస్తోందని అందులో భాగంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలో మూడపల్లి గ్రామంలో 6 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. వేములవాడలో ఆగిపోయిన మినీ స్టేడియం పనులు, సిరిసిల్లలో మినీ స్టేడియం నిర్మాణం కోసం భూమి సేకరణ పూర్తి అయిందన్నారు. ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తున్నారని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో మంత్రుల చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగి%శీ%దన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం శివ సేన రెడ్డి మాట్లాడుతూ తను స్పోర్ట్స్ చైర్మన్ గా నియామకం అయిన నాటి నుండి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గం లో మినీ స్టేడియాలో నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నారని అన్నారు. వారి కృషి ఫలితంగా నేడు వేములవాడ నియోజకవర్గంలో రెండు స్టేడియాలు మంజూరు అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వం క్రీడాకారులను క్రీడలను ఏమాత్రం పట్టించుకోలేదని, వారు 10 సంవత్సరాల కాలంలో క్రీడలకు 400 కోట్లు కేటాయిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 800 కోట్లు కేటాయించడం జరిగినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచి గ్రామాల్లో నుంచి ఒలంపిక్ లో ఆడేలా మెరికల్ లాంటి క్రీడాకారులను తయారు చేయునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

## నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం
## రాష్ట్ర కార్మిక,ఉపాధికల్పన,గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి





**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని బింగి ఎల్లయ్య గార్డెన్స్ లో రాష్ట్ర కార్మిక,ఉపాధికల్పన,గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగ గాజ్వేల్ శాశనసభ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇందిరమ్మ గృహాల 2వ విడుత 2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు ప్రొసీడింగ్స్ అందించారు.ఈ సందర్బంగా మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను అందించి పేద ప్రజల గుండెల్లో నిలిచారు.పేద ప్రజల అభివృద్ధికి సీఎం కంకణం కట్టుకున్నారు.కోవిడ్ సమయంలో వైద్యం కోసం ప్రజలు ఇబ్బంది పడ్డారు.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.అంతకంటే ఎక్కువ ఖర్చు అయితే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇస్తున్నాము.900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చాము.గజ్వేల్ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తా.సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ద్వారా లబ్ధి చేకూరుతుంది.మానిఫెస్టోలో లేకున్న 13 వేల కోట్లతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం.వర్షాకాలంలో పేద ప్రజలు ఇబ్బంది పడరాదని చౌక ధరల దుకాణాల ద్వారా ఒకే సారి 3నెలల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాము.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతు భరోసా సాయం వారం పది రోజుల్లో రైతులందరికీ ఖాతాలోకి వస్తుంది.సొంతం ఇల్లు ఉండాలనే పేద ప్రజల కోరిక మేరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా బీద ప్రజలకు సాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంది.5 లక్షలతో 600 ఫీట్ల వరకు మాత్రమే ఇళ్ళు నిర్మించుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అర్హులు అందరికీ రాబోయే మూడు,నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంది.విద్య, వైద్య,ఇండ్లు,ఇరిగేషన్,మౌలిక వసతులు కల్పన తదితర అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది.ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంత ఇబ్బంది ఉన్న మెదక్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రిగా జిల్లా అభివృద్ధి చేస్తా.దాదాపు 3000 ఇండ్లు గజ్వేల్ లో సాంక్షన్ చేసాము.600 చదరపు ఫీట్ల కంటే ఎక్కువ కట్టుకోరాదు.200 ఉచిత విద్యుత్ యూనిట్ల స్కీమ్ కింద రాని వారు అప్లయ్ చేసుకువాలి.500 గ్యాస్ స్కీమ్ రాని అర్హత ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవాలి.జిల్లాలో సమస్యలుంటే సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు.జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ సొంత ఇంటిని కలిగి ఉండడం ప్రజలందరికీ కల ఆ కలను నెరవేరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజల పక్షాన ధన్యవాదాలు.ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఇండ్లను ఆరు నెలల పూర్తిచేసుకుని పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ లు గరీమా అగ్రవాల్,అబ్దుల్ హమీద్,గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ,హౌసింగ్ పీడీ దామోదర్ రావు,గజ్వేల్ ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి,వంటిమామిడి ఏఎంసి చైర్మన్ విజయ మోహన్,కుకునూరుపల్లి ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులు,అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



**అక్షరవిజేత, పాపన్నపేట**

శ్రీ ఏడుపాయల వన దుర్గాభవానీ మాత అమ్మవారిని మాజీ మంత్రి, నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతా రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అమ్మవారికి సునితా లక్ష్మారెడ్డి కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ సూర్య శ్రీనివాస్,ప్రధాన అర్చకులు శంకర్ శర్మ లు మాజీ మంత్రి సునీతారెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

# తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కు వినతి పత్రం అందజేత

**బిఎన్ఆర్కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న**



**అక్షర విజేత గజ్వేల్:**

శుక్రవారం రోజున గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బింగి ఎల్లయ్య గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల పట్టా పంపిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ ని కలిసి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది. కామల్ల ఐలన్న మాట్లాడుతూ వెల్ఫేరు బోర్డు నుండి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం గతంలో అందించడం జరిగింది. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళకు అప్ప జెప్పి ఆర్థిక వనరులను పక్కదారి పట్టించే విధంగా ప్రయత్నిస్తుందని ఆయన వివరించారు. గత సంవత్సరం నుండి ఇన్సూరెన్స్ ఇవ్వడంలో గాని ఐడి కార్డులు రెన్యువల్ చేయడంలో గాని కార్మికులకు ఎలాంటి లబ్ధి పొందడం లేదని ఆయన గుర్తు చేశారు.బోర్డులోని డబ్బులన్నీ వృధా ఖర్చులకు అనేక కార్యక్రమాలు శ్రీకారం చుట్టినారని చెప్పడం జరిగింది. హెల్త్ చెకప్ ల పేరు మీద వేల కోట్ల రూపాయలు మెడికల్ డిపార్ట్మెంట్ దారిమలిస్తున్నారని ఆయన మంత్రి కి వివరించడం జరిగింది.కార్మిక శాఖ మంత్రి వివేక్ స్పందిస్తూ తప్పకుండా బోర్డు లో అవకతవకలన్నీ చూసి కార్మికులకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది.

# ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి కాపాడాలి

## జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్



**అక్షరవిజేత,రాయికల్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్మన్ దావసంతా సురేష్ అన్నారు.

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పలు వార్డులను జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించారు ఈ సందర్భంగా దావసంత సురేష్ మాట్లాడుతూకెసిఆర్ పాలనలో సంక్షేమం అభివృద్ధి తో పాటు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తే, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. సానిటేషన్ మీద కనీసం శ్రద్ధ కూడా ఈ ప్రభుత్వానికి లేదని కవితక్క కృషి వల్లే రాయికల్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పాటై రాయికల్ పట్టణము అభివృద్ధి చెందిందని,కల్వకుంట్ల కవితక్క ఇందూరు నిజామాబాద్ ఎంపీగా ఉన్నప్పుడు రాయికల్ పట్టణ అభివృద్ధి కోసం మంజూరు చేసిన 25 కోట్ల రూ:ల నిధులలో ఇంకా రెండున్నర కోట్ల రూ :లు మిగిలి ఉండడంతో ఆ నిధులతో పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీలను పూర్తి చేయాలన్నారు.డ్రైనేజీ లేక వర్షాల వల్ల నీరు నిల్వ ఉండి దోమలు తయారై డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు సోకి ప్రజలు బాధపడుతున్నారని వెంటనే డ్రైనేజీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి కాపాడాలని అన్నారు. ఇప్పుడున్న అసమర్థ సీ.ఎం. వల్ల తెలంగాణ అభివృద్ధి కుంటుపట్టిందన్నారు జడ్పీ చైర్మన్ వెంట రాయికల్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటిఅనిల్, కో ఆర్డినేటర్ శ్రీధర్ , మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ నాయకులు మహేష్ గౌడ్, తిరుపతి, ప్రశాంత్ రావు , వినోద్ ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో కబ్జాచేసిన వారిని వదిలేదే లేదు :- కోలన్ హనుమంత్ రెడ్డి



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్**

మూడు సార్లు గెలిచాడు ముప్పై చెరువు, కుంటలని కబ్జా చేశాడు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పై మండిపడ్డా కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డి.సూరారం లోని పలు కాలనీల్లో బోరు బావులు ఎండి పోయి తీవ్ర నీటి కొరత ఏర్పడింది అంటూ కాలని వాసులు కొందరు రెడ్డిని కలిసి సమస్యను విన్నవించుకోగా.ఇవ్వాల కాలనీల్లో పర్యటించిన ఆయన స్థానికంగా ఉన్న నీటి కుంటను కబ్జా చేయడం వల్లనే నీటి కొరత ఏర్పడింది అన్నారు.సర్వే నెంబర్.21లో ఉన్న కొత్త కుంట చెరువు ను కొందరు బిఆర్ఎస్ నాయకులు మట్టి పోసి,పూడ్చి చెరువును కబ్జాలు చేస్తున్నారని రూములు నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలోనీ పలు చెరువు లను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేసి,ఆక్రమలకు పాల్పడ్డా వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక, చెరువులు, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రా ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కొత్త కుంట చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తాము ఆక్రమణకు గురైన చెరువులను పునర్మించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి మరియు , శ్రీ రామ్ నగర్ మరియు కృష్ణ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ




**అక్షర విజేత గరిడేపల్లి**

మాన్యశ్రీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలనుసారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జులై 7 లోపు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ, మండల కమిటీల ఏర్పాటు కొరకై పిలుపునివ్వడం జరిగింది.అట్టి కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా 20-06-2025 న సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ సూచనలతో, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ ఆధ్వర్యంలో హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ సూచనలతో, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న మాదిగ,కొత్తపల్లి రవి మాదిగ ఇన్చార్జిల బాధ్యతలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అబిరెడ్డిగూడెం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షునిగా రేవూరి సాయికిరణ్ నీ ఎన్నుకోవడం జరిగింది, ఉపాధ్యక్షుడు రేవూరి అంజయ్య, ప్రధాన కార్యదర్శి రేవూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పోలేపల్లి వేణు, కోశాధికారి రెడపంగు నాగి , సోషల్ మీడియా రేవూరి నాగబాబు, ఆర్గనైజర్ సెక్రెటరీ రేవూరి రాము, గౌరవ అధ్యక్షులు గా అప్పిరెడ్డిగూడెం గ్రామ మాజీ సర్పంచులు అయినటువంటి చిలక కాశయ్య, రేవూరి నాగయ్య పాల్గొన్నారు, సలహాదారులు గా చిలక సైదా బాబు మరియు రేవూరి వీరస్వామి లను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా ఈ కార్యక్రమంలో చిలక ఉపేందర్, రేవూరి నాగార్జున, పాలరపు నాగరాజు, రేవూరి నాగేష్, నరేష్, సైదులు, శివాజీ, నవీను, గామయ్య, మొదలైన వారు కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగరాజు, కొత్తపల్లి మైసయ్య,పవన్ గ్రామ పెద్దలు,యువత, మహిళలు, విద్యార్థులు,మొదలైన వారు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర యువతకు ఆదర్శం

**శ్రీరామోజు రాజ్ కుమార్**

**అక్షర విజేత: చిగురుమామిడి**



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ పేరు తెలువని తెలంగాణ వ్యక్తి ఉండదు ఆయన హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి లక్ష్మీకాంతరావు దంపతులకు 06 ఆగస్టు 1934 నా జన్మించారు చిన్ననాటి నుండి ఎంతో అభ్యుదయ భావాలతోని మెలిగిన ఆయన హనుమకొండలో పాఠశాల విద్యను అభ్యసించారు. ఉన్నత విద్యాను బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ఎంఏ, అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ఎంఏ , ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో పిహెచ్‌డి , హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బిఎడ్ పూర్తి చేశారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్నారు అలాగే 1952లో చేసిన ముల్కీ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు మలిదశ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో తెలంగాణ ప్రజానీకాన్ని అంతా ఒకటిగా చేసేందుకు ఎన్నో వ్యూహ రచనలు చేసి మరెన్నో ప్రసంగాలతో తెలంగాణ ప్రజలను ఉద్యమం వైపు నడిపించి ఎన్నో సలహాలు సూచనలు ఇస్తు ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకై అహర్నిశలు పాటుపడిన వ్యక్తి జయశంకర్ ఆజన్మ బ్రహ్మచారిగా ఉంటూ తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించి తను కోరుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రాకముందే 21 జూన్ 2011లో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించారు ఆయన కోరుకున్న తెలంగాణ రాష్ట్రం వచ్చింది కానీ తెలంగాణ సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి పథంలోకి వెళ్తే నే సబ్బండ వర్గాలకు నీల్లు నియామకాలు అందుతేనే ఆయన కోరుకున్న తెలంగాణ లభించినట్టు ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందన్నారు ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకంలో చేర్పించాలని ఆయన జయంతి కార్యక్రమం తో పాటు వర్ధంతి కార్యక్రమం కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని చిగురుమామిడి విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్ కోరారు

# అత్యాచార నిందితుడు అరెస్ట్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



యాచారం మండలంలో మంతన్ గౌరెల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం 85 ఏళ్ల వృద్ధురాలు రాత్రిపూట నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి జొరబడి అత్యాచా యత్నం చేసి పారిపోయాడు కాగా శుక్రవారం గ్రామ శివారు లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు అదే గ్రామానికి చెందిన (23) ఏళ్ల యువకుడు గ్యార శివ గా గుర్తించారు. నిందితుడిని శుక్రవారం కోర్టులో హాజరు పరచగా వారి ఆదేశాల మేరకు జ్యుడీషియల్ కస్టేడికి తరించినట్లు సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.

## ఒలంపిక్ డే రన్ లో క్రీడాకారులు పాల్గొనాలి



జూన్ 23 న జయశంకర్ భూపాలపల్లి జిల్లాయువజన క్రీడా అధికారి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగే అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా నిర్వహించే డే రన్ విజయవంతం చెయ్యాలనిఈ కార్యక్రమంలో అన్ని క్రీడా సంఘాల సభ్యులు, క్రీడాకారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని అన్నారు.ఈ డే రన్ జూన్ 23న ఉదయం 6:00 గంటలకు భూపాలపల్లి హనుమాన్ గుడి నుండి సింగరేణిస్టేడియం వరకుర్యాలీముగిస్తుంది.క్రీడాకారులు,అసోసియేషన్ సభ్యులుపాల్గొని ఈయొక్క 39వ ఒలంపిక్ రన్ డే ను విజయవంతం చేయాలని డివైస్ ఓ కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం దారం ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం భార్య రూపదేవి ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్,మ్యాక లక్ష్మణ్, శనిగరపు తిరుపతి,తాళ్ల హరినాథ్,దూడం రామాంజనేయులు,దూస వెంకన్న,విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్లు ఈనెల 25 వరకు గడువు పెంపు

**రిజిస్ట్రేషన్ లో గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి.**
**డిగ్రీ కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోండి.**
**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం.**



**అక్షర విజేత గజ్వేల్:**

గజ్వేల్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మూడవ విడత డిగ్రీ అడ్మిషన్లు ఈనెల 25వ తేదీ వరకు గడువు పెంచడం జరిగినదని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం తెలిపారు.అన్ని హంగులతో కొనసాగుతున్న ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం 2025 - 26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ హెల్ప్ లైన్ ద్వారా గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం తెలిపారు. ఇప్పటికే రెండు విడతల అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికాగా మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఈనెల 25వ తేదీ వరకు కొనసాగుతుందని ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, ఎం.పీ.సీ.ఎస్ , బయోటెక్నాలజీ ,బి.బి.ఏ హెల్త్ కేర్ మేనేజ్మెంట్, మైక్రో బయాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కో-ఆర్డినేటర్ డాక్టర్ .పి.జయరాజు లు తెలిపారు .డిగ్రీ అడ్మిషన్లు ,దోస్త్ సందేహాలకు 9440968813, 9885855078 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## పంబాల సంతోష్ కు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!!



**అక్షర విజేత , శివంపేట.**

శివంపేట మండల కేంద్రమైన గ్రామపంచాయతీ తాజా మాజీ వార్డు సభ్యుడు పంబాల సంతోష్ జన్మదిన సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సాల్వతో సన్మానం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ రాజీపేటపద్మ వెంకటేశ్వర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దగల్ల లక్ష్మీనరసయ్య చేన్నాపూర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బగలాముఖి శక్తిపీఠంఅమ్మవారి సన్నిధిలోఅంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసాలు!!

**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి పిల్లలకు బగులాముఖి అమ్మవారి గుడిలో అక్షరాభ్యాసాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ పూజారి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిడిపిఓ గారు హాజరై నారు. చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో అవకాశం చాలా మంచిదని చిన్నారులు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండి మంచిఅక్షరాభ్యాసాన్ని కొనసాగించాలని ఈ కార్యక్రమంలో తల్లులకు తెలియపరిచారు. మండల సూపర్వైజర్ సంతోష అంగన్వాడీ టీచర్లు నవీన కృష్ణవేణి ఆయాలు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మానవ అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాల నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**
**మానవ అక్రమ రవాణా చేస్తున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది**
**మిగిలిన ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల మానవ అక్రమ రవాణా కేసులో 10 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఎనిమిది మంది ని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు ఎస్పీ మాట్లాడుతూ ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లో వాదిగొంది గ్రామం ఆసిఫాబాద్ మండలానికి చెందిన యువతి మిస్సింగ్‌గా ఉన్నట్లు ఒక వారం క్రితం వచ్చిన పిటిషన్‌పై ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో బాధిత యువతి తెలిపిన వివరాల ప్రకారం తనను మోసగించి తక్కువ కులానికి చెందిన వ్యక్తిగా చూపిస్తూ తనని అమ్మి వేసిన ఎవరు రారు అని భావించి తనని రూ.1,30,000కు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులకు అమ్మేసినట్లు తెలిపింది వారు ఆమెను బలవంతంగా తప్పుదారిలో నెట్టినట్లు ఆమె తెలిపింది ఈ నేపథ్యంలో మరో బాధిత యువతి ముందుకొచ్చి తనను కూడా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వేరే వ్యక్తులకు రూ.1,10,000కు అమ్మేశారని అదే విధంగా మోసపోయానని తెలియజేసింది ఈ రెండు ఘటనలపై వేరే వేరే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి మొత్తం 10 మంది నిందితులు ఈ కేసుల్లో ఉన్నట్లు గుర్తించగా వారిలో 8 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగింది మిగిలిన ఇద్దరు నిందితుల కోసం దర్యాప్తు కొనసాగుతోంది ఈ ఘటనలు ఒంటరి మహిళలు పెళ్లి కానీ వారు భర్త చనిపోయిన వారు ఇలాంటి మహిళల పై జరుగుతున్న మానవ అక్రమ రవాణా అక్రమ చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది దర్యాప్తు కొనసాగుతోంది

**నిందితుల వివరాలు:**

ఏ-1. పరికి పండ్ల విజయ లక్ష్మి, ( భర్త: వెంకటేశ్వర్లు, వయసు 50 సం., కులం బిసి పద్మశాలి, వృత్తి టైలరింగ్, నివాసం ఇందిరమ్మ కాలనీ మంచిర్యాల )

ఏ-2.సత్యంశెట్టి సుజాత ( డబ్ల్యూ/ఓ శ్రీనివాస్, వయస్సు: 36 సం, కులం: బి సి- మున్నూరుకపు, ఓసిసి: కూరగాయల వ్యాపారం, ఆర్/ఓ టి ఆర్ నగర్, ఆసిఫాబాద్.)

ఏ-3.బోయిరే పంచాపుల, (డబ్ల్యూ/ఓ క్రి.శ. తుకరం, వయస్సు: 43 సం, కులం: బిసి-బెస్త, ఓసిసి: వాటర్ ప్లాంట్ బిజినెస్, ఆర్/ఓ రాజంపేట, ఆసిఫాబాద్.)

ఏ-4. తాడూరి ఉష, (డి/ఓ క్రి. శ. చంద్రయ్య, వయస్సు: 45 సం, కులం: బిసి- చాకలి, ఓసిసి: కూలి, ఆర్/ఓ భేండరా గ్రామం, వాంకిడి మండలం)

ఏ-5.కామేరి హరిదాస్, (ఎస్/ఓ బాబన్న, వయస్సు: 60 సం, కులం: ఎస్ సి- నేతకానీ, ఓసిసి: పోలీస్ కానిస్టేబుల్ (పి సి-1669), ఆర్/ఓ ఇంటి నెంబర్ 6-55/121, న్యూ రాజంపేట, ఆసిఫాబాద్)

ఏ-6.దుర్గం సుధాకర్, (ఎస్/ఓ బాపు, వయస్సు: 36 సం, కులం: ఎస్సి- నేతకానీ, ఓసిసి: కూలీ నీల్వాయి గ్రామం, వేమనపల్లి మండలం, మంచిర్యాల జిల్లా).

పై నిందితుల నుండి ఆరు మొబైల్ ఫోన్స్ 50 వేల రూపాయలు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం.

ఏ-7.బశేర్ రమేష్ గౌడ్, దబ్లా గ్రామం, మాండసోర్ జిల్లా, మధ్యప్రదేశ్

ఏ-8.బశేర్ సురేఖ,దబ్లా గ్రామం, మాండసోర్ జిల్లా, మధ్యప్రదేశ్

ఏ-9.సోని జగదీశ్, (ఎస్/ఓ ఓం ప్రకాష్, వయస్సు: 26 సం, కులంబీ ఓబీసీ, ఓసిసి: లారీ డ్రైవర్, ఆర్/ఓ జవరా మధ్యప్రదేశ్)

ఇందులో నిన్న ఇద్దరు నిందితులను ఏ-8 సురేఖ మరియు మొదటి కేసు లో ఏ-4 ఘనశ్యామ్ ప్రజాపత్ లను ఆసిఫాబాద్ బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపడం జరిగింది.

**పరారీ లో ఉన్న నిందితులు :**

ఏ-7.బశేర్ రమేష్ గౌడ్, దబ్లా గ్రామం, మాండసోర్ జిల్లా, మధ్యప్రదేశ్ మరియు ఏ-9 సోనీ జగదీష్ ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి

రెండు కేసుల్లో నిందితులుగా ఉన్నవాళు: 1)హరిదాస్ (తండ్రి. బాబన్న)

తను ముందు కూడా పోలీసు స్టేషన్ తిర్యాని పరిధిలో ఇలాగే నేరంలో పాల్గొనడమైనది. క్రైం నం. 30/2019 గా నమోదు చేయబడి ఉంది.

2)బశేర్ రమేష్ గౌడ్

3)బశేర్ సురేఖ

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, మానవఅక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

# రైతు సమస్యలు త్వరగా పరిష్కరించాలి

**రైతులందరికీ రైతు భరోసా సహాయం అందిలా చూడాలి**
**సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మంచాల మండలం బండ లేమూర్ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాహాసిల్దార్ ఎం.వి.ప్రసాద్ రావు కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ బండాలేమూర్ లో భూసమస్యలతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రెవెన్యూ సదస్సులో వాటి పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకున్నారని వాటిని త్వరగా పరిష్కరించాలని కోరారు. గ్రామం శివారు గుట్టల్లో ఉన్న పశువుల బెడద వల్ల పొలాల్లో రైతులు పంటలు సాగు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 20 ఏళ్లుగా అడవిలో వందలాదిగా పశువులు ఉన్నాయని అవి రైతులు వేసిన పంటలను నష్టం చేస్తున్నాయని అన్నారు. వాటి నుండి పంటలను కాపాడుకోలేక రైతులు తమ పొలాల్లో పంటలు వేయడమే మానేయడం జరిగిందని చెప్పారు. సుమారుగా 20 ఏళ్లుగా పంటలు వేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగుధయకమైన పొలాల్లో చెట్లు పెరిగిపోయి అడివి ప్రాంతంగా మారిందని దీనివలన రైతు భరోసా సహాయం కూడా అందిండం లేదని అన్నారు. పశువులను పట్టుకొని గోశాలలకు తరలించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. కావున ఇప్పటికైనా ఆ పశువులన్నిటిని ఈ ప్రాంతం నుండి పట్టుకెళ్లాలని డిమాండ్ చేశారు. పశువులు లేకుండా అయితే రైతులు తమ పొలాల్లో పంటలు సాగు చేసుకుంటారని అన్నారు. అలాగే రైతులకు రైతు భరోసా సహాయం కూడా అందుతుందని చెప్పారు. పశువుల బెడద నుండి కాపాడి రైతులు పంటలు పండించుకునేలా చూడాలని అలాగే రైతు భరోసా సహాయం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, మాజీ ఎంపీటీసీ వట్టి వెంకటేష్, మల్లం జంగయ్య, బద్దుల మల్లేష్, జర్పుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 7ఎమ్మార్పీఎస్ 31ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**అక్షర విజేత మహేశ్వరం**



మహేశ్వరం మండల మాన్సన్ పల్లి గ్రామంమహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం మాన్సన్ పల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు అనగా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ గారిని కొనియాడారు మాదిగలనే చెప్పుకోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని , మందకృష్ణ మాదిగ గారితో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు..... భవిష్యత్తులో మా జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను పూజా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది,నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని మన నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ చాతిని ముందు ఉంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది మాన్సన్ పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీఅధ్యక్షులు సంగెం యాదయ్య ఉపాధ్యక్షులు ఏర్పుల యాదయ్య ప్రధాన కార్యదర్శి ఎద్దు మహిపాల్ మాదిగ కార్యదర్శి :: ఏర్పుల కుమార్ అధికార ప్రతినిధి:ఎద్దు రామయ్య,కోశాధికారి:కొండని గణేష్,సలహాదారుడు: ఎర్ర మల్లేష్, ఏర్పుల శంకరయ్య, ఏర్పుల శ్రీశైలం, ఏర్పుల గణేష్, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ , ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, ఏర్పుల శంకరయ్య మాదిగ, ఏర్పుల గణేష్ మాదిగ, ఏర్పుల మల్లేష్ మాదిగ, ఏర్పుల యాదయ్య మాదిగ, ఏర్పుల రాజు గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేత



అక్షర విజేత గజ్వేల్:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా శుక్రవారం రోజున ప్రజ్ఞాపూర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి చేతుల మీదుగా గజ్వేల్ నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు.అనంతరం మర్కూక్ మండల లబ్ధిదారులకు ఎంపీడీవో అశోక్ కుమార్,ఎంపీ ఓ సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు తండా కనకయ్య గౌడ్,ఉపాధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకం యాదగిరి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి విడుతలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాబడిన వారందరికీ ప్రెసిడెంట్ పత్రాలు అందజేయడం జరిగిందని,అర్హులై ఉండి ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేని వారు మండల అధికారులను సంప్రదించి దరఖాస్తులు ఇవ్వాలని తెలియజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లులు రావడం సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.పేదల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,దానికి నిదర్శనమే నేడు మన మండలంలో 297 మందికి ఇందిరమ్మ ఇండ్లు రావడం అని కొనియాడారు.తమ పేర్లు జాబితాలో రావడం ప్రొసిడింగ్ పత్రాలను అందజేయడంతో లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి,మండల నాయకులకు, ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ గ్రామ సెక్రెటరీ శాంతి,పాములపర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి,వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు,పాతూర్ తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు,వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం చేపట్టిన వంద రోజులు యాక్షన్ ప్లాన్ బేస్ కాంగ్రెస్ నేతలు

ఇల్లెందులపాడులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం.



అక్షరవిజేత మధిర :

మధిర మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మున్సిపాలిటీ పరిధి నాలుగవ అవార్డు ఇల్లెందులపాడులో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం జరిగింది.డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్క ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ సూచనలతో పారిశుద్ధ్య నిర్వహణ పరమైన పనులు,మురికి కాలువలు,కాలవల్లో పుడిక, పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టి వార్డులో పేరుకుపోయిన చేత,కాలవల్లో పూడిక,పిచ్చి మొక్కలు తొలగింపు వంటి కార్యక్రమాలు చేపట్టటం,ప్రభుత్వ పనితీరు బేస్ అన్నారు.వర్షాకాలం కావడంతో పరిసరాలు శుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సైతం ప్రబలే అవకాశాలు ఉన్నాయి అందుచేత ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామినేని రామనాథం, కాంగ్రెస్ నాయకులు కోట డేవిడ్,కె.మురళి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



అక్షరవిజేత,ఆలేరు :

ఆలేరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న వై ఎస్ ఎన్ గార్డెన్స్ లో లబ్ధిదారులకు వారి కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుట్టిపాటి మధుసూదన్ రెడ్డి ,యాదగిరి గుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం మండల పార్టీ ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ యాదగిరిగుట్ట అధ్యక్షులు కానుగు బాల్ రాజ్ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు దానవత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు గంధమల్ల గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ భవన్ దేవరకొండ నందు పుట్టినరోజు వేడుక.



అక్షర విజేత, దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం దేవరకొండ యందు సభ్యుల పుట్టినరోజు వేడుకలు నిర్వహించి వారిని ఆనందపరచడమే లక్షముగా జరుపుతున్నామని కార్యదర్శి అంకం చంద్రమౌళి అన్నారు. శుక్రవారం ముసిని వీరయ్య కార్యవర్గం సభ్యులు 68వ పుట్టినరోజు వేడుక సంఘం కార్యవర్గం, సభ్యులు, కుటుంబ సభ్యులు సమక్షంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ నా పుట్టినరోజు ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇస్సాక్, మరియు కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాలుగోన్నారు.

# సైబర్ క్రైమ్ పై అవేర్నెస్ పోస్టర్ని విడుదల చేసిన ఎస్ఐ మధుకర్ రెడ్డి.!!

అక్షర విజేత, శివంపేట.



శివంపేట మండల కేంద్రంలో ఎస్సై మధుకర్ రెడ్డి సైబర్ క్రైమ్ అవేర్నెస్ పోస్టర్ను శుక్రవారం విడుదల చేశారు. అనంతరం ఎస్సై మధుకర్ రెడ్డి మాట్లాడుతూ శివంపేట మండలంలోని అన్ని గ్రామాలలో ముఖ్యమైన ప్రదేశాలలో సైబర్ అవేర్నెస్ పోస్టర్స్ ను అంటించడం జరుగుతుందని అన్నారు. తద్వారా ప్రజలందరూ కూడా చైతన్యవంతులు కావాలని, ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 19 30 నెంబర్ కి కాల్ చేయాలని ఎస్ఐ మధుకర్ రెడ్డి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
-పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్.



అక్షరవిజేత మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి 8రోజులు కావస్తున్న కూడా ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వ విద్యాసంస్థల మౌలిక సదుపాయాలను కల్పించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం తొర్రూర్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు టాయిలెట్స్ త్రాగునీరు మరియు విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు మూత్రశాల లేకపోవడంతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఫర్నిచర్లు,తరగతి గదిలో ఫ్యాన్స్ లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వారు మండిపడ్డారు.అలాగే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ నోట్ బుక్స్ తొందరగా ఇవ్వాలని 6తరగతి నుండి10వ తరగతి వరకు విద్యార్థులకు తెలుగు,హిందీ, గణితం సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని కోరారు.కొన్ని పాఠశాలల్లో నన్నుతో భోజనం అందిం చకుండా నాసిరకంగా పెడుతున్నారని అర్థం చేస్తున్నారు.తక్షణమే స్థానిక అధికారులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా టీబీ ముక్తా భారత్ అభియాన్ ప్రోగ్రాం



అక్షర విజేత ఇల్లంతకుంట:

2025 సంవత్సరం చివరి నాటికి మన దేశం నుండి క్షయ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా ప్రధాన మంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ ప్రోగ్రాం శుక్రవారం ఇల్లంతకుంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాలిపల్లె ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్/పల్లె దవాఖాన ఆధ్వర్యంలో ముస్కానిపేట,కేసనపల్లి, పత్తికుంటపల్లి గ్రామాల ప్రజల కొరకు ముస్కానిపేట గ్రామ పంచాయతీ లో క్షయ వ్యాధి నిర్మూలన , సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు, బి పి, షుగర్, రక్త హీనత, సుఖవ్యాధులు, హెచ్ ఐ వి, పరీక్షలు చేయడం జరిగింది, అవగాహన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరంలో 85 మందికి పైగా టీబి స్క్రీనింగ్ చేయడం జరిగింది అందులో 10 మంది అనుమానితుల నుంచి స్పుటం శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపడం జరిగింది,15 మంది లక్షణాలు ఉన్న వాళ్లని ఎక్స్ రే గురించి సిరిసిల్ల జనరల్ హాస్పిటల్/ మెడికల్ కళాశాల కి తీసుకెళ్లడం జరిగింది, ఈ సందర్భంగా పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్ మాట్లాడుతూ బీపీ, షుగర్ ,క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు అలాగే పొగ త్రాగే వారు ఎక్కువగా క్షయ వ్యాధికి గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు, క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు ,జ్వరం ,ఆకలి లేకపోవడం ,రాత్రి చెమటలు పట్టడం ,బరువు తగ్గడం, కఫంలో రక్తం రావడము ఉన్న వారు తేమడ పరీక్ష చేయించుకోవాల్సిందిగా సూ చించారు, క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు, నిక్షయా పోషణ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకు 1000 పౌష్టికా హారం కొరకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో గాలిపల్లె ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్ , సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్వైజర్ నాగరాజు, హెచ్ ఈ వో వెంకట రమణ, సూపర్వైజర్ జవహర్, శోభా రాణి, ఏ ఎన్ ఎమ్ కవిత, ఐ సి టిసిల్యాబ్ టెక్నిషియన్ ప్రకాష్, కౌన్సిలర్ సురేష్,ఆశాలు, ప్రజలు, పాల్గొన్నారు.

# యోగాతో స్మోకింగ్‌కు గుడ్బై చెప్పండి.

పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



ధూమపానం అలవాటును ఎంత గా ప్రయత్నించినా.. వదకలేక పోతున్నాం అనే వాళ్ళు యోగా సాధన తో సైతం ఆశించిన ఫలితాన్ని పొందచ్చు అని పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం నాడు ఆయన యోగా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ.. యోగా సాధనతో ఆత్మ సంతృప్తి తో పాటు దృఢ చిత్తం కూడా సాధ్యం అని "మాచన" సూచించారు. యుక్త వయస్సు నుంచే యోగా సాధన చేస్తే.. ఆలోచన లో ఉన్నతి, పరిణతి, కార్యాచరణలో స్పష్టత వస్తుందని రఘునందన్ అన్నారు. దిశ లేని పయనం కన్నా.. యోగా సాధన తో ఎంతో ప్రయోజనం ఒనగూరే అవకాశం లేకపోలేదని రఘునందన్ అన్నారు. ప్రతి రోజూ కాసేపు ఐనా యోగా సాధన చేయడం వల్ల కలిగే మంచి ఫలితం స్వీయానుభవం తో నే వస్తుందని "మాచన" స్పష్టం చేశారు. డీ అడిక్షన్ సెంటర్ లను ఆశ్రయించే కంటే యోగా తో అలవాడే ఉత్తమ ఆలోచన సరళితో పొగ తాగడం మానేసే అవకాశం ఉందని రఘునందన్ చెప్పారు. యోగా ఆరోగ్య పరంగానే గాక మానసిక ఆరోగ్యం కు కూడా ఉత్తమ మార్గం అని లక్ష్య సాధన కోసం, ఏకాగ్రత కోసం ఉపకరించే సాధన అని రఘునందన్ వివరించారు.

# ఆదర్శ పాఠశాలలో ఖాళీల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం


అక్షర విజేత, దేవరకొండ



దేవరకొండ నియోజకవర్గం నేరడుగొమ్ము మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులను హవర్లీ బేస్డ్ టీచర్ హెచ్ బి టీ ప్రాతిపదికన భర్తీ చేయుటకు దరఖాస్తులు కోరనైనది. పోస్టుల ఖాళీల వివరాలు పీజీటీ ఇంగ్లీష్-1,పిజిటి బోటనీ-1,పిజిటి పొలిటికల్ సైన్స్-1 పై మూడు పోస్టులకు సబ్జెక్టుల వారిగా పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లకు పీజీ మరియు బి.ఎడ్ అర్హత కలిగిన అభ్యర్థులు తేదీ 23- 6-2025 నుండి 25-6-2025 వరకు రెండు జతల జిరాక్స్ తీసుకొని పాఠశాల ప్రిన్సిపల్ కొర్ర శిరీష కి పాఠశాల పనివేళలో దరఖాస్తు చేసుకోగలరు.

# బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా బగ్గలి అజయ్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి




బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడంలో భాగంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా బగ్గలి అజయ్ ను నియమించినట్టు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. గతంలో బీసీ యువజన సంఘం నగర అధ్యక్షునిగా పనిచేసిన బగ్గలి అజయ్ బీసీ సంక్షేమ సంఘానికి ఎన్నో రోజులుగా చేస్తున్న సేవలను చూసి గుర్తించి పదవి ఇవ్వడం జరిగిందని నరాల సుధాకర్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రావాలంటే యువత గట్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు అన్నారు. యువత సాధించలేనిది ఏమీ లేదని యువత గట్టిగా పోరాడితే అధికార పీఠాలు కూడా కదులుతాయని అన్నారు. బీసీలకు చెందాల్సిన హక్కులు చెందుతాయని రాష్ట్ర కార్యదర్శి ఆకలి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, విజయ్, గంగాధర్, సాయి, బసవ చంద్రకాంత్, మురళి, విజయ, సాయిలు, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# రత్య తండా వాసికి డాక్టరేట్

శుభాకాంక్షలు తెలియజేసినవద్యా లచ్చి రామ్ నాయక్





అక్షరవిజేత,దేవరకొండ

రత్య తండా వాసి డాక్టర్ రేట్.రమావత్ చందర్ , తల్లితండ్రులు,హరిసంగ్, బదిలీ, రత్య నాయక్ తండాలో మొట్టమొదటి డాక్టరేట్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్. సూపర్వైజర్ డాక్టర్ ఈ వీ సీ శేఖర్ రావు ప్రొఫెసర్ ఈ విద్యాసాగర్, డిజైన్ అండ్ అనల్సిస్ ఆఫ్ ఆక్టివ్ పవర్ ఫిల్టర్ విత్ ఏ ఎన్ ఎన్ అండ్ ఎల్ ఎం ఎస్ కంట్రోలర్ ఇంటిగ్రేటింగ్ ఏ పవర్ బ్యాలెన్స్ మెథడ్ ఫర్ ఇంప్రూవ్డ్ పవర్ క్వాలిటీ విత్ నాన్ లీనియర్ లోడ్, వి భాగంలో పరిశోధన చేయబడినది.దేవరకొండ లోని ప్రభుత్వ పాఠశాల కళాశాల నుండి విద్యభ్యసించి జరిగింది స్నేహితులు బంధువులు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు

## విద్యా,వైద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్.ఆదర్శ్ సురభి**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి జిల్లాలోని మక్తల్ నియోజక వర్గంలోని అమరచింత ఆత్మకూర్ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమలు, మత్స్య శాఖ మరియు క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను సూచించారు.వాకిటి శ్రీహరి రాష్ట్రంలో మంత్రి పదవి స్వీకారం చేసిన అనంతరం శుక్రవారం తొలిసారిగా మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత. ఆత్మకూర్ మున్సిపాలిటీల లో పర్యటించారు.జిల్లాకు మొదటిసారి విచ్చేసిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కి అమరచింత లో జిల్లా కలెక్టర్ పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరచింతఆత్మకూరు, ప్రాంతంలో విద్యా, వైద్య రంగానికి అభివృద్ధి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. అనంతరం అమరచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, శాదిముబారక్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి తన చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు, పత్రాలు అందజేశారు.

## పద్మారావ్ నగర్ అభివృద్ధి చేస్తా - కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి



అక్షర విజేత కాప్రా:

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి డివిజన్ పరిధిలోని పద్మారావ్ నగర్ కాలనీలో కాలనీ వాసులు, అధికారులతో పర్యటించారు.ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ - కాలనీ పర్యటనలో పద్మారావ్ నగర్ కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపిన అంతర్గత రోడ్లు, పార్కుల అభివృద్ధి మరియు శానిటేషన్ పనులను చేయిస్తానని హామీయిచ్చామన్నారు.డివిజన్ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా పద్మారావ్ నగర్ కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి - కాప్రా ఏ ఈ సూరజ్ , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు , మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఏఎంసి డైరెక్టర్ పూర్ణయాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, రిజ్వాన్ ఖాన్, రాకేష్ యాదవ్,శ్రీధర్ రెడ్డి, జి సత్యనారాయణ, పి నరేందర్ గౌడ్,వినోద్, ఆకుల సంతోష్, సోంనాథ్, షాబుద్దిన్, మూర్తజా, ప్రదీప్, సిద్దిక్, రాజన్ తదితరులు మరియు పద్మారావు నగర్ కాలనీ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వర్ రావ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నాగరంలో శ్రీ కట్ట మైసమ్మ మానస దేవి దేవస్థానం జీర్ణోద్ధరణ ప్రతిష్ట



అక్షర విజేత కీసర:

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నరాయ చెరువు కట్ట నాగారం చెరువు కట్టపై గల శ్రీ కట్ట మైసమ్మ తల్లి శ్రీ మానస దేవి దేవస్థానం జీర్ణోద్ధరణ ప్రతిష్ట కార్యక్రమ మహోత్సవం వారం రోజులుగా ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు ర్యాల అశోక్,ర్యాల కృష్ణ,,ర్యాల రమేష్,, ర్యాల సన్నీ , ర్యాల అనిల్ , ర్యాల బాలు యాదవ్ లు, మరియు మామిళ్ల శ్రీనివాస్ యాదవ్, దాసరి ధన్ రెడ్డి దాసరి రాంరెడ్డి, కౌకుట్ల చంద్ర రెడ్డి, కౌకుట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లా బోయిన సత్యనారాయణ, బొల్లా బోయిన శ్రీశైలం యాదవ్, గూడూరు కృష్ణారెడ్డి, కృష్ణ, కుమ్మరి నాగులు, యాదమ్మ, రజిని, ఎల్లయ్య ముందుండి గుడి యొక్క విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలు దాతల సహకారంతో జయప్రదం చేయడం జరిగింది.

## అర్ధ రాత్రి ఇంటినీ తగలబెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

అక్షర విజేత: నందిపేట్



నందిపేట్ మండలం రామ్ నగర్ లో గురువారం అర్ధరాత్రి సమయంలో కోయల్కర్ లావణ్య, శ్యామల వాళ్ళకి చెందిన ఇంటిని, వారు గత మూడు రోజుల క్రితం వాళ్ల బంధువుల ఇంటికి అదిలాబాద్ వెళ్లగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు వాళ్ళ ఇంటిలోకి లోకి చొరబడి అక్రమంగా ప్రవేశించి, వారి ఇంటిలోని వస్తువులన్నింటిని తగలబెట్టారని కుటుంబ సభ్యురాలు కోయల్ కార్ లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులు





అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

యోగా నేర్చుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని భానుపురి ఉన్నత యోగమండలి నిర్వాహకులు దేవరశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని సాధకులతో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతము నుండి వచ్చిన ఈ యోగ కు పరమశివుడు ఆద్యులు అని తెలిపారు. మానవుని శారీరక మానసిక, ఆధ్యాత్మిక కోణాలన్నింటిని సమగ్రంగా సంయోగపరచి స్థిరమైన సంతృప్తికరమైన ఉత్పాదన జీవితాన్ని సాధించేందుకు ఆధ్యాత్మికంగా ఈశ్వరునితో ఏకమయేందుకు దోహదం చేసేదే యోగాన్ని తెలిపారు. యోగా అంటే చాలామంది శారీరక కదలికలు శ్వాస ప్రక్రియను మాత్రమే అనుకుంటారు కానీ నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి ఆత్మశక్తుల కలయిక యోగాన్ని తెలిపారు. యోగా చేయడం వల్ల ఎముకలు దృఢంగా శక్తివంతం చేయడంతోపాటు, రోగా నిరోధక శక్తిని పెంపొందించి అధికంగా ఆహారము తినాలి అనే మీ కోరికకు యోగ అడ్డుకట్ట వేస్తుందన్నారు. నిద్రలేమిని తట్టుకోవడం, రక్తపోటును తగ్గించడం, గుండె యొక్క ఆరోగ్యాన్ని పెంచడం, శారీరక నైపుణ్యాన్ని పెంచుతూ మతిమరుపును తగ్గిస్తుందనీ అన్నారు. చేతులు కాళ్లలో తిమ్మిరి ఉండడం సమన్వయం చేస్తుందన్నారు. అలసటను దూరం చేయడంతో పాటు మధుమోహాన్ని నియంత్రిస్తుందన్నారు. మల బద్ధకమును నయం చేసి కండరాల బలాన్ని పెంచుతుంది అన్నారు. ఎన్నో ప్రయోజనాలు ఉండే ఈ యోగాన్ని ప్రతి ఒక్కరు తమ దీన చర్యలలో బాగం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యోగా సాధకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్, గాంధీ ఆశయాలలో నడుద్దాం తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

**నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి**
**నాలుగు కోట్ల రూపాయలతో క్రీడా ప్రాంగణం నిర్మిస్తాం**



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు జై బాపు, జై భీమ్, జై సావిదాన్ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో అవమానాలకు గురై అంటరానితనాన్ని సమూలంగా రూపుమాపడానికి ఆర్థికంగా వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను, బానిస బతుకుల నుండి బ్రిటిష్ వాళ్ళని ఎదిరించి భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీజీ ఆశయాల బాటలో నడుద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. మహనీయుల విగ్రహాలకు పూలమాలవేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు ఆధ్వర్యంలో వీపనగండ్ల గ్రామ యువకులు మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి గ్రామంలో క్రీడలు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణం లేదని కోరగా స్పందించిన మంత్రి వెంటనే గ్రామంలోని తన సొంత భూమిని క్రీడా ప్రాంగణంగా మార్చుకోండి అని తెలిపారు.తెలంగాణ క్రీడా చైర్మన్ శివసేన రెడ్డి తో మాట్లాడి గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో క్రీడా ప్రాంగణాన్ని వెంటనే అభివృద్ధి చేపిస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని గట్టు పైన ఉన్న పొలాలకు రైతుబంధు పడడం లేదని కాంగ్రెస్ నాయకులు కోరగా స్పందించిన మంత్రి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి 50 లక్షల రూపాయలతో నిర్మించడానికి భూమి పూజ నిర్వహించారు. భవన నిర్మాణానికి మొదటి విడతగా 20 లక్షల రూపాయలు ఈజీఎస్ నిధులు,30 లక్షల రూపాయలు మంత్రి నిధులతో నిర్మిస్తామని అన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను పక్కాగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాము రాజశేఖర్, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లారం సుదర్శన్ రెడ్డి, వల్లభాపురం నారాయణరెడ్డి, సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి,ముదిగొండ గోపి, కావలి మహేష్,బస్వరాజు గౌడ్, ఎత్తం కృష్ణయ్య, వైయస్ వెంకటయ్య,డిజె శివ,యాదయ్య,పసుపుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో చక్రం తిప్పుతున్న అనధికార నాయకుడు



**తెరచాటు రాజకీయం చేయడంలో సిద్ధహస్తుడు**
**పంచాయతీ కార్యదర్శి అని, ప్రజల మనసులోని మాట**

అక్షర విజేత నర్సింహులపేట

మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి లో రాజకీయ చక్రం తిప్పుతున్న అనధికార రాజకీయ నాయకుడు పంచాయతీ కార్యదర్శి తన హస్తలాఘవం ( చేతి నైపుణ్యం ) ప్రదర్శించి ఎల్ త్రీ లో ఉన్న వారి పేర్లు ఎల్ వన్ గా మార్చి, ఎల్ వన్ లో ఉన్న వారి పేర్లు ఎల్ టు, ఎల్ త్రీ లో చేర్చు తన మార్క్ రాజకీయాన్ని ప్రదర్శిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిజమైన ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైనటువంటి నిరుపేదలకు తీరని ద్రోహం చేస్తున్నాడని పంచాయతీ కార్యదర్శిని అధికార పార్టీ మండల నాయకుడిని, గురించిగ్రామ ప్రజలు బహిరంగంగానే చర్చించుకోవడం గమనర్హం. ఇందిరమ్మ ఇళ్లలో తన పేరుపై ఇండ్లు మంజూరు చేపిస్తే కొంత సొమ్ము ఇస్తానని ఒక లబ్ధిదారుడు ఒప్పందం చేసుకోగా అతనికి ఇల్లు మంజూరు కాగా, అనుకున్న మాట ప్రకారం లబ్ధిదారుడు కొంత సొమ్ము ముట్ట చెప్పినట్టు కార్యకర్తలే చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ తతంగం తెలిసి సీనియర్ నాయకులు పార్టీ మీద అభిమానంతో పార్టీ అభాసు పాలవుతుందని, నియోజకవర్గ పార్టీ పెద్దలకు తెలపగా మీ మండల పార్టీ అధ్యక్షునికి చెబుతాను మరల ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూస్తానని, అర్హులైనటువంటి వారికి రెండో విడతలో మంజూరు చేస్తాము అని చెప్పండని చెప్పడం జరిగిందని, కాంగ్రెస్ లో గత 30 సంవత్సరాల నుండి పార్టీని నమ్ముకొని ఉన్నవారు సైతం నోరు మెదపలేని పరిస్థితి వచ్చిందని వారు మనసులో మదన పడుతున్నామని. మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ మనగడ కష్టమే అని ఎవరికి వారే సమాధానం చెప్పుకోవడం వారివంతయ్యింది, ఒకవైపు మండల పార్టీ అధ్యక్షుని ఒంటెద్దుపోకడ, మరోవైపు పంచాయతి కార్యదర్శి తీరుతో సీనియర్ నాయకులకు తలనొప్పిగా తయారైంది, చూడాలే మరి ఇప్పటికైనా శాసనసభ్యులు మండల కేంద్రం పై దృష్టి సారించి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ముందుకు వెళ్లలేమని నిర్మోమాటంగానే చెప్పవలసిన పరిస్థితి వస్తుందని, చెప్పుతామని అంటున్నారు. చూడాలే మరి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయా లేదా అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ మనసులోని ఆవేదనను వెళ్లబుచ్చుతున్నారు.

# ఒలంపిక్ రన్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



రాష్ట్ర ఒలంపిక్ సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్.ఆర్ చౌరస్తా నుండి జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ముఖ్యఅతిథిగా పాల్గొని ఒలంపిక్ టార్చ్ , జెండాను ఊపి ఒలంపిక్ రన్ ను ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఒలంపిక్ ప్రపంచ దేశాలన్నీ ఈ క్రీడల్లో పాల్గొంటారని ప్రతి క్రీడాకారుని కల ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనాలానే ఆశయమని అన్నారు. ఒలంపిక్ డే సందర్భంగా జిల్లా ఒలంపిక్ సంఘం నిర్వహించిన ఒలంపిక్ రన్ క్రీడాకారులు విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. చదువుతోపాటు అందరి విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని ప్రతి విద్యార్థి ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా క్రీడాకారులు జాతీయ జెండాను అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ సంఘం సభ్యులు నిజామాబాద్ నగర ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల కొరకే భూభారతి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**అక్షర విజేత కృష్ణ**

భూభారతి రెవెన్యూ సర్వే చివరి రోజు అయిన జిల్లా కలెక్టర్ కృష్ణ, మాగనూర్, తాసిల్దార్ కార్యాలయలలో, మున్సిపాలిటీ లో నిర్వహిస్తున్న స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. జిల్లాలో ప్రతి గ్రామపంచాయతీలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని వాటిలో వచ్చిన అప్లికేషన్లను స్వీకరించి కేటగిరీల వారీగా నోటీసులు అందజేసి ఆర్. డి. ఓ. ఎమ్మార్వో స్థాయిలను ఉంటే పరిష్కరించస్తామని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 3500 అప్లికేషన్స్ వచ్చాయని తెలిపారు. గత నెల కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు గ్రామంలో నిర్వహించడం జరిగిందని వచ్చిన అప్లికేషన్లను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మాగనూర్ తహసీల్దార్ కార్యాలయం లో వచ్చిన అప్లికిషన్స్ లను పరిశీలించారు. మగనూరు లో ఇప్పటివరకు ఎన్ని అప్లికిషన్స్ వచ్చాయని వాటిలో ఎన్ని పరిష్కరించారని తహసీల్దార్ ద్వారా తెలుసుకున్నారు. మండలం లో 264 అప్లికిషన్స్ వచ్చాయని వాటిలో 234 వరకు ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిలో ఉన్నవాటిని పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు. పరిష్కరించాబడ్డ వాటిని ఎప్పటికి అప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కృష్ణ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి లో ఎన్ని ఫీర్యాదులు అందాయి వాటిలో ఎన్ని పరిష్కరింప్పబడ్డాయి వాటి వివరాలను తెలుసుకున్నారు. కృష్ణ మండలం లోని కేజీబీవీ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పాఠశాల లో విద్యార్థుల సంఖ్య ఇప్పటి వరకు ఎంతమంది విద్యార్థులు వచ్చారు అని యస్ ఓ ద్వారా తెలుసుకున్నారు. వంట గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. ఫుడ్ కమిటీ తప్పనిసరి గా ఉండాలని ఉపాధ్యాయులలో ఒక్కరు భోజనం సమయం లో భోజనానికంటే ముందు భోజనం చేయాలని తప్పనిసరిగా రిజిస్టర్ మెంటైన్ చేయాలన్నారు. నీటి వృదా కాకుండా కుళాయిలను మరమ్మతు చేయాలన్నారు. విద్యార్థులకు వసతి గృహ లలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టి కి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.

# చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ



**అక్షర విజేత కమలాపూర్:**

హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాలతో, కమలాపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఈరోజు చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో నిరుపేద చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ను అందించి వారి ఇళ్ళకు ముగ్గులు పోసి ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా చేనేత కార్మికులు కళ్ళలో ఆనందంతో కాంగ్రెస్ పార్టీకి ప్రణవ్ బాబు కు రుణపడి ఉంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాసరావు, విష్ణు దాసు వంశీధర్ రావు, కంభంపాటి ప్రసాద్, ఆన్ కార్ అశోక్, మార్కెట్ డైరెక్టర్ కిన్నెర కృష్ణమూర్తి ,మసన చంద్రశేఖర్ ,వైనాల సాంబయ్య చేనేత కార్మికులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇండ్లలో నిజమైన అర్హులకు మొండి చేయ్యి

**ఇండ్ల ఎంపికలో నీవాటాకు కొన్ని ఇండ్లు మా వాటాకు కొన్ని ఇండ్లు అని పంచుకుంటున్న పంచాయతీ కార్యదర్శి, అధికార పార్టీ నాయకుడు**

**అక్షర విజేత నర్సింహులపేట**

తెలంగాణ ప్రభుత్వం శాశ్వత గృహాలు లేని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు చేపట్టిన ఒక పరివర్తనాత్మక కార్యక్రమం, గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా రాష్ట్రంలో నిరాశ్రయులకు, ఆశ్రయం కల్పించడమే ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యం. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కి సంబంధించిన మార్గదర్శకాలు: ఎల్ వన్ అంటే, సొంత స్థలం ఉండి ఇల్లు లేనివారు అని అర్థం. వీరు పూరి గుడిసెలు, పూరి పాకలు, రేకుల ఇళ్లలో నివసించే వారిని ఎల్ వన్ కేటగిరిగా గుర్తించి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఎల్ టు దీనిలో సొంత స్థలం కానీ ఇల్లు లేని వారు ఎల్ టు కేటగిరిగా పరిగణించి రెండవ ప్రాధన్యత ఇస్తారు. ఎల్ 3 దీనిలో ఇప్పటికే ఇల్లు ఉన్నవారు, వీరికి చివరి ప్రాధాన్యత ఇస్తారు. ఇవి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడానికి కావలసిన అర్హతలుగా రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. కానీ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలు పక్కకు పెట్టి, పంచాయతీ కార్యదర్శులు అధికార పార్టీ మండల నాయకులు కుమ్మక్కై వారి ఇష్టానుసారంగా, ఎల్ త్రీ లో ఉన్న వారి పేర్లు ఎల్ వన్ గా మార్చి, ఎల్ 1 ఉన్న వారి పేర్లు తొలగించి ఎల్ త్రి గా మార్చి, ఎల్ వన్ లో ఉన్నవారికి ఇల్లు మంజూరు అయినట్లుగా స్థానిక శాసనసభ్యుల చేతుల మీదుగా మంజూరి పత్రాలు పంపిణీ చేయించడం జరిగింది. ఇండ్ల మంజూరుకి ముందు రేకుల ఇండ్లలో ఉన్నవారు, పాత ఇల్లు ఉన్నవారు కూల్చివేసుకొండని మండల నాయకులు స్థానిక నాయకులు చెప్పగా ఇల్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారు, నిరుపేదలు, నాయకుల యొక్క మాటలు నమ్మి అమాయకంగా ఇల్లు కూల్చి వేసుకున్నారు, ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఆశగా వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తుండగా చావు కబురు చల్లగా చెప్పినట్టు, అమాయకంగా నాయకులు వారి ఇళ్లకు వెళ్లి మీకు వచ్చే విడతలో ఇల్లు మంజూరు అవుతుంది అప్పటిదాకా మీరు ఓపిక పట్టాలని చెప్పగా, ఇల్లు కూల్చి చేసుకున్న వారు, నెత్తి నోరు కొట్టుకొని దుఃఖించడం వారివంతయింది. అసలే వర్షాకాలం ఉన్న ఇల్లు కూల్చివేసికున్నాం, మేము ఎక్కడ ఉండాలనే వారి రోధనలు, అరణ్య రోదనలుగా మారుతున్నాయి, ఇదంతా గమనించి కొంతమంది అధికార పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు నిలదీసి ఇలా అమాయకుల ఇండ్లను కూల్చి చేసుకోండి అని చెప్పి వారిని మోసం చేస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మీ యొక్క ఒంటెద్దు పోకడల వలన కాంగ్రెస్ పార్టీ మనుగడకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించగా మేము మండల నాయకులం ఏమి చేయాలో, ప్రజలకు ఏమి చెప్పాలో మాకు తెలుసు, మీరు మాకు చెప్పవలసిన అవసరం లేదని ఘాటుగా సమాధానాలు చెప్పడంతో నిర్ఘాంత పోవడం తమ వంతు అవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలతో తమ ఆవేదనను వెల్లబుచ్చుకున్నట్టు బోగట్ట.




# దళితల పై దాడులు ఆగవు అంటూ మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం

**ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో మహిళను కులం పేరుతో దూషిస్తూ కర్రలతో కొట్టిన కాంగ్రెస్ నాయకులు**

**దళితులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్న బహుజన సమాజ్ పార్టీ**



**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్**

బి.ఎస్.పి నారాయణపేట జిల్లా అధ్యక్షులు బుదిగేలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామానికి చెందిన చిప్పలపల్లి ఆనంద్ అనే వ్యక్తిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆనంద్ ఇద్దరు కుమార్తెలు గ్రామానికి వచ్చి మా నాన్నను ఎందుకు కొట్టారని నిలదీయడంతో మహిళలపై దాడికి పాల్పడిఅసభ్య పదజాలంతో మహిళలను కులం పేరుతో దూషిస్తూ, కర్రలతో దాడి చేశారు ఆ మహిళలు తప్పించునే ప్రయత్నం చేసినకూడా వదలకుండా వెంటపడి దాడి చేసిన కాంగ్రెస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్యుడు గుజ్జర్లపూడి రాంబాబులపై కఠిన చర్యలు తీసుకుని వారిపై కేసు నమోదు చేయాలని అలాగే అన్ని కులాలలో ఉన్న అణగారిన పేద ప్రజల పక్షాన బహుజన సమాజ్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలోఊట్కూరు మండల అధ్యక్షులు కొక్కు గౌతమ్,%ఖ% వెంకటేష్ పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులు అయినప్పటికీ విద్యార్థులందరూ సుమారు 30 ఆసనాలకు సకలాంగులకు దీటుగా ప్రదర్శించారు. విద్యార్థులు వేస్తున్న ఆసనాలను చూసి ఆశ్చర్యచక్తులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి మాట్లాడుతూ మన పురాతన కాలం నుండి యోగా అనేది చాలా ప్రాముఖ్యత కూడుకున్నదన్నారు.. పురాతన కాలంలో యోగ శరీర అవయవాలు కదలికకు అనుగుణంగా పనిచేయడం ద్వారా ప్రశాంతమైన జీవితం కొనసాగేదన్నారు.. అలాగే కనీసం మందులు కూడా చాలా తక్కువగా వాడే వారన్నారు.. ఆ మందులు సైతం చెట్ల మూలికలతో ప్రాచీన ఆయుర్వేద ఔషధాలతో ఎంతటి పెద్ద వ్యాధినైనా అధిగమించి ఎన్నో సంవత్సరాలు కాలం వెళ్లదీసే వారన్నారు... కానీ ప్రస్తుత తరుణంలో ఉరుకుల పరుగుల జీవితంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఎక్కువగా మందులు వాడడం జరుగుతుందన్నారు.. కెమికల్స్ తో కూడిన మందులతో సైడ్ ఎఫెక్ట్స్ అనేవి వచ్చే ఆస్కారం ఉంటుందన్నారు.. కానీ ప్రాచీన వైద్యము మరియు యోగాతో మానసిక ప్రశాంతత శరీర అవయవాలు కదలిక, నాడీ వ్యవస్థ ప్రతి ఒక్కటి ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు.. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలు వారిని అసలు దివ్యాంగులు అనే పదం వాడకుండా విద్యార్థులను స్నేహ సొసైటీ నిర్వాహకులు



ఎస్ సిద్దయ్య, అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎస్.జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, యోగ ఉపాధ్యాయురాలు వీణా మరియు సిబ్బంది అన్ని రంగాల్లో రాణించేందుకు వారిని ఎంత అభినందించిన తక్కువేనని వారు అన్నారు.. కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2023 సంవత్సరంలో హైదరాబాద్ కనహ శాంతి వనంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో 20 మంది మానసిక వికలాంగులు పాల్గొనడం ఆ సంవత్సరంలో సామాజిక న్యాయ మరియు సాధికారిక మంత్రిత్వ శాఖకు లింకా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డు రావడం చాలా సంతో చించ దగ్గ విషయం అన్నారు.. అలాగే ఈ సంవత్సరం కూడా 17 మంది పిల్లలు అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొనడం ఎంతో శుభ పరిణామం అన్నారు. అనంతరం స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు ఒక స్థాయికి రావడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం మరియు జిల్లా పాలన యంత్రాంగం జిల్లా కలెక్టర్, న్యాయమూర్తులు అలాగే జిల్లా సంక్షేమ అధికారి మరియు తల్లిదండ్రులు ప్రతి ఒక్కరి సహకారంతోనే పిల్లలు రాణించగలుగుతున్నారని తెలిపారు.. అలాగే స్నేహ సొసైటీ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ప్రతి ఒక్కరి సహకారంతోనే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేయడంలో ప్రతి ఒక్కరి కృషి దాగి ఉందని అభినందించారు. ఈ యోగా కార్యక్రమంలో అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ నరేష్ స్వాతిల పెండ్లి రోజు సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ!

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పాశుద్ధ్య కార్మికులు!!**



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేటమండల కేంద్రంలోని శివ్వంపేట గ్రామానికి చెందిన సీనియర్ విలేఖరి శేరిపల్లి నరేష్ స్వాతి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శివ్వంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం శేరిపల్లి నరేష్ దంపతులు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులతో పాటు ఒక్కొక్కరికి 5 కేజీల సన్నబియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా పరిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి తమకు వేతనాలు రావడం లేదని ఈ విషయం తెలుసుకున్న నరేష్ స్వాతి దంపతులు వారి పెండ్లి రోజు సందర్భంగా మాకు బియ్యంతో పాటు గా నిత్య వసర సరుకులు అందజేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ఆ భగవంతుడి ఆశీర్వాదాలతో నిండు నూరేండ్లు చల్లగా ఉండాలని కోరుకుంటున్న మన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, విలేకరులు గోవింద్ చారి, వెంకటేశం ,రాజు, సానే ఆనంద్, రాజీపేట నగేష్, ఖదీర్ లతో పాటు పరిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన పోలీస్ కమీషనర్

**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :**

పోలీస్ విధి నిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణా రాష్ట్రంలో రెండవ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో వివిధ రంగాలలో పోటీలు నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో నేరాలు జరిగినప్పుడు అట్టి నేర స్థలంలో సేకరించవలసిన నేర సమాచారం కోసం " పోలీస్ క్లూస్ " ఏ విధంగా సేకరించాల అనేదని కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించారు.ఇందులో భాగంగా శుక్రవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సమక్షంలో సి.ఐలు, ఎస్.ఐలు సిబ్బందికి ఎంపిక పరీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి ఎ.సి.పి స్థాయి వరకు పని పద్ధతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయని, పనిలో పోటీతత్వం అలవాటుపడుతుందన్నారు. సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్ , ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నేడు ఇందులో ఫోరన్సిక్ సైన్స్ ఫింగర్ ప్రింట్ ,లిఫ్టింగ్,ప్యాకింగ్, ఐ.ఓ ఫోటో గ్రాఫి , వీడియోగ్రాఫీల కోసం ఎంపికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎ.ఎస్.ఐ నుండి కానిస్టేబుల్ వరకు వారి అబ్జ ర్వేషన్ పని తీరును మెరుగుపర్చడం పరీక్షించడం అబ్జర్వేషన్ పరీక్ష, నిందితులను గుర్తించే పరీక్ష మొదలగునవి నిర్వహించడం జరిగింది.ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వా రెడ్డి , సి.సి.ఎస్. ఎ.సి.పి నాగవేంద్ర చారి , సీసీఆర్బి ఏసీపీ రవీందర్ రెడ్డి , సి.ఐలు, ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి.

**-జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్**

**అక్షర విజేత ములుగు ప్రతినిది**



మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.ప్రభుత్వం రేషన్ కార్డుదారుల కు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ (జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం) ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభించడం జరిగినది. జిల్లా లోని 222 రేషన్ షాపుల ద్వారా తేది.19 నాటికి కేవలం 19 రోజుల్లో 5,218 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం ను లబ్ధిదారులకు పంపిణీ చేసి రాష్ట్రంలో ములుగు జిల్లా ముందంజలో ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రేషన్ కార్డు దారులకు ఇబ్బందుల కలుగకుండా రేషన్ సన్న బియ్యం లబ్దిదారులకు100 శాతం పంపిణీ చేయడం జరిగినదని ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం




**అక్షర విజేత ఎర్రుపాలెం:**

రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన భూ భారతి చట్టం తెచ్చి అందరికీ సత్వర న్యాయం జరిగే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ మన్నే ఉషా శారద పేర్కొన్నారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని కొత్తపాలెం, రేమిడిచర్ల గ్రామాలలో శుక్రవారం రైతు సదస్సులో పాల్గొని అర్జీదారుల నుంచి దరఖాస్తులను తాసిల్దార్ సేకరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సదస్సులు రైతులకు ఎంతో ఉపయోగకరమని దాన్ని అందరు సద్వినియోగం పర్చుకోవటం వలన సత్వర న్యాయం అందుతుందని బాధితులకు సూచించారు. ఈనెల 3 నుంచి ప్రారంభమై 2025 జూన్ 20వ తారీకున ముగిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఓ జాన్ దర్గా సాహెబ్, ఆర్ ఐ లు రవికుమార్, రాజశేఖర్, వరలక్ష్మి, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## పైలెట్ ప్రాజెక్టు ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**అక్షర విజేత సూర్యపేట ప్రతినిధి**

పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇండ్లకి సంబంధించి గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు హౌసింగ్ అధికారులతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకి సంబంధించి పునాది నిర్మాణ%శ%,గోడల నిర్మాణం, స్లాబ్ , ఇల్లు పూర్తిగా నిర్మాణం పూర్తి అవ్వగానే నాలుగు దశలలో ఎప్పటికప్పుడు ప్రతి వారం హౌసింగ్ ఎ ఈ లు ఫోటో కాప్చర్ చేసి రిపోర్ట్ హౌసింగ్ పి డి కి పంపిస్తే ప్రతి శనివారం రోజు రాష్ట్ర స్థాయి అధికారులకి ఇండ్ల నిర్మాణానికి సంబందించిన చెల్లింపులు కొరకు పంపటం జరుగుతుందని ప్రతి సోమవారం లబ్దిదారుల అకౌంట్ లో అమౌంట్ చెల్లింపులు చేయటం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఏమైనా టెక్నీకల్ సమస్యలు, లబ్ధిదారుల పేర్లు,బ్యాంకు అకౌంట్ నెంబర్ లో తప్పులు,ఏమైణా ఉంటే ప్రజలకి ఇబ్బంది కల్గించకుండా అధికారులు సరిచేయాలనీ సూచించారు.ఈ వెబ్ క్స్ సమావేశం లో హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, హౌసింగ్ డిప్యూటీ డి ఈ జబ్బార్,హౌసింగ్ ఎ ఈ లు,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు బాగు చేయండి మహాప్రభో.!.

**ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు.**
**జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉన్న గ్రామంలోని వీధి దీపాల పరిస్థితి అధోగతి.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



వీధి దీపాలు వెలగడం మహా ప్రభో అని ఎన్నిసార్లు మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు, మున్సిపల్ అధికారులకు తెలిపిన అందుబాటులో లేక పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీలో నెలల కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. ఈ విషయంపై మున్సిపల్ ప్రజలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా ఆదిభట్ల మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న చౌరస్తాలో, కొంగరకలాన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న వీధి దీపాలు వెలగడం లేదని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన స్పందించడం లేదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉన్న గ్రామంలోనే వీధి దీపాల పరిస్థితి ఇలా ఉంటే మిగతా చోట ఎలా ఉంటుందో దీన్నిబట్టి మనకు అర్థమవుతుంది. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి వీధి దీపాలు బాగు చేయకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈఓ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:**

నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖి చేశారు. అధ్యాపకులు, సిబ్బంది హాజరు, విద్యార్థుల హాజరు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బుద్దిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి మాట్లాడుతూ కళాశాలలో మరింత మెరుగుగా అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. అలాగే అధ్యాపకులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారినీ ప్రోత్సహిస్తూ కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేట్ల చూడాలని అన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థుల తరగతులను ప్రణాళిక బద్ధంగా ప్రారంభించాలని అన్నారు. కళాశాలలో సిబ్బంది, అధ్యాపకుల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## పర్యావరణ ప్రేమికుడు మొక్కలు నాటడం బృహత్తర కార్యక్రమం

**పదహారేళ్లుగా మొక్కలు నాటడం ఆదర్శనీయం**
**ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్ వెల్లడి**



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి**

మొక్కలు నాటడం, పర్యావరణాన్ని రక్షించడం ఎంతో గొప్ప విషయమని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్ అన్నారు. నేటి కాలంలో అటవీ ప్రాంతంలో ఉండే చెట్లను నరికి వేస్తూ తమ స్వలాభం కోసం మొక్కలను నరికి వేసే వారికి పూసల గల్లీకి చెందిన రావుట్ల జనార్ధన్ ఎంతో ఆదర్శప్రాయుడని ఆయన అన్నారు. తనను చూసి మిగతా వారందరూ కూడా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడి ఆకుపచ్చ తెలంగాణగా మార్చాలని కోరారు. పర్యావరణ ని కాపాడుతున్న జనార్ధన్ తన కుటుంబ సభ్యులతో కలకాలం జీవించాలని రేంజ్ ఆఫీసర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన 50 జన్మదిన సందర్భంగా పూసల గల్లీకి చెందిన ప్రింటింగ్ ప్రెస్ కుమారుడు మిథున్ పర్యావరణానికి సంబంధించిన కప్పును బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ సతీష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన పాఠశాల ఉపాధ్యాయులు

**అక్షరవిజేత, ఏర్గట్ల:**

పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా, ఏర్గట్ల ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు సుమారు 30కి పైగా వేప చెట్లు, కానుగ చెట్లను నాటడం జరిగింది. పాఠశాల ఆవరణ పచ్చదనంతో పాటు భవిష్యత్తులో చక్కని నీడను, చల్లని గాలిని అందించడం కోసం ఈ చెట్లను నాటడం జరిగిందని, వీటి సంరక్షణ కోసం ట్రీ గార్డ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి తెలిపాడు. విద్యార్థులు ఈ మొక్కలకు ప్రతినిత్యం నీటిని అందించాలని, వాటి సంరక్షణ కోసం పిల్లలతో కమిటీని కూడా ఏర్పాటు చేసి, ఆ మొక్కల బాగోగులు విద్యార్థులకు అప్పచెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిరుద్దీన్, ప్రసాద్, పవన్, రాజశేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్ శర్మ, గంగాధర్, రాజనర్సయ్య, గంగా మోహన్, ట్వింకిల్, జ్యోతి, సబితా పాల్గొన్నారు



## ఎదూలాపురం హై స్కూల్‌లో పర్యటించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**అక్షర విజేత ఎదులా పురం మునిసిపాలిటీ :**

శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం ప్రభుత్వ పాఠశాల అయిన జెడ్ పి హెచ్ ఎస్ మరియు ఎం పి పి ఎస్ స్కూల్ లో పర్యటించి విద్యార్థిని, విద్యార్థుల సమస్యలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ లకు ధీటుగా తమ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు కూడా ఉండాలని వారికి స్కూల్ ఐడి కార్డ్స్,టైలు మరియు బెల్ట్స్ కావాలని భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తేగా వెంటనే స్పందించి విద్యార్థిని, విద్యార్థులకు పైన తెలిపిన సామాగ్రి మొత్తం 360 మంది పిల్లలకు తన సొంత నిధులతో ఒక వారం రోజుల్లో అన్ని సమకూరుస్తానని,ప్రైవేట్ స్కూల్ లకు ధీటుగా సానుకూలంగా స్పందించి వెంటనే టై,బెల్ట్ మరియు ఐడి కార్డ్స్ తయారీ దారుణ్ణి పాఠశాలకు పిలిపించి పిల్లల కోరికలు నెరవేరుస్తానని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.అలాగే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మధ్యాహ్న భోజనం తయారీ మరియు వాటి నాణ్యత స్వయంగా కలియ తిరిగి వంటలను పర్యవేక్షించి పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు కోరిన భూక్యా సురేష్ నాయక్.సానుకూలంగా స్పందించినందుకు పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మరియు వారి కోరిక నెరవేర్చబోతున్న పిల్లలు భూక్యా సురేష్ నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా బగ్గలి అజయ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడంలో భాగంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా బగ్గలి అజయ్ ను నియమించినట్టు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. గతంలో బీసీ యువజన సంఘం నగర అధ్యక్షునిగా పనిచేసిన బగ్గలి అజయ్ బీసీ సంక్షేమ సంఘానికి ఎన్నో రోజులుగా చేస్తున్న సేవలను చూసి గుర్తించి పదవి ఇవ్వడం జరిగిందని నరాల సుధాకర్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రావాలంటే యువత గట్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు అన్నారు. యువత సాధించలేనిది ఏమీ లేదని యువత గట్టిగా పోరాడితే అధికార పీఠాలు కూడా కదులుతాయని అన్నారు. బీసీలకు చెందాల్సిన హక్కులు చెందుతాయని రాష్ట్ర కార్యదర్శి ఆకలి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, విజయ్, గంగాధర్, సాయి, బసవ చంద్రకాంత్, మురళి, విజయ, సాయిలు, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**అక్షర విజేత, ఆర్మూర్ :**

సుబ్బిర్యాల్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు. అలాగే మండల అధ్యక్షులు చిన్నారెడ్డి సూచనలతో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి , మహేందర్ , లవన్ , రాజు , నర్సారెడ్డి ఎర్రన్న జహీర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.లబ్ధిదారులు మాట్లాడుతూ ఈ యొక్క చెక్కులు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి మండల అధ్యక్షులకు గ్రామ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# మంత్రి హామీల అమలు విఫలం

**ఇచ్చిన హామీలు మరిచిన మంత్రి.**
**మంత్రి హెూదాలో వచ్చిన అమరచింత అభివృద్ధి ప్రస్తావనే లేదు.**
**అమరచింతలో కుంటుపడిన అభివృద్ధి**
**మండలమై ఏళ్లు గడుస్తున్న**
**కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు**
**విద్య వైద్యం రవాణా లేక వెనకబడిపోయింది**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వనపర్తి జిల్లా అమరచింత మక్తల్ ఎమ్మెల్యేకు పలుమార్లు విద్య వైద్యం రవాణా సౌకర్యాలపై విన వినతిపత్రమిచ్చినా ఎమ్మెల్యేగా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అమరచింతకు ఏళ్ల చరిత్ర ఉన్న అభివృద్ధి విషయంలో మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న పరిస్థితి ఏర్పడింది గతంలో నియోజకవర్గ హెూదా కోలిపోయిన 28 సంవత్సరాల నుంచి మక్తల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ఇప్పటికి విద్యపరంగా ఇంటర్ నుంచి డిగ్రీ కాలేజీలు లేకపోవడం వైద్య పరంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేకపోవడం మెరుగైన వైద్యం అందించకపోవడం. వనపర్తి జిల్లా నుంచి డైరెక్ట్ గా బస్సు సౌకర్యాలు కల్పించకపోవడం. అమరచింత అన్ని విధాలుగా అభివృద్ధి జరగకపోవడం ఎందరో నాయకులు ఎమ్మెల్యేలు మారిన ఇన్ని రాజకీయ పార్టీలున్న వ్యక్తిగత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప. ఊరు బాగు కోసం కష్టపడిన వారు లేరు ఎన్నికల సమయంలో నిద్ర మాని అయినా ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ప్రజలతో ఓట్లు వేయించుకున్న నాయకులు గెలిచిన తర్వాత అమరచింత అభివృద్ధిపై దృష్టి



పెట్టకపోవడం. ఈ విషయంలో ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు

ఎన్నో సంవత్సరాలుగా దుబాయ్ కుంటలు సొంత ఖర్చులతో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని పోరాటాలు చేసిన మాజీ ఎమ్మెల్యే నుంచి ఇప్పుడు మంత్రి అయిన వారి దగ్గర నుంచి హామీలకే పరిమితమైన సమస్య ఎన్నికల సమయంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఇప్పటి కొత్త మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరి. హామీలు అమలు పరచడంలో శ్రద్ధ పెట్టడం లేదేమో అనిపిస్తుంది ఇంటర్ నుంచి డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు హామీ ఇచ్చిన గెలిచి ఎమ్మెల్యే అయిన తర్వాత మంత్రి అయిన కూడా ప్రధాన సమస్యలపై ప్రస్తావించకపోవడం అమరచింత ప్రజలు తీవ్ర ఆవేదన గురవుతున్నారు. మక్తల్ ఎమ్మెల్యే నుంచి రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి అమరచింతకులు రావడంతో అమరచింత అభివృద్ధికై మంత్రి ఏదైనా హామీ ఇచ్చిస్తాడేమో నిధులు ఇస్తాడేమో ఆశపడిన ప్రజలు ఆశలు అడియాశలు అయ్యాయి. అమరచింత ఎంత పోరాటాలకు పురిటి గడ్డ అయినా సొంత సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పోరాడిన సాధించుకోలేని పరిస్థితి ఏర్పడిందని. స్వార్థ రాజకీయాలకు అమరచింత నిలయంగా మారిందని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు

ఇప్పటికైనా కనీస వసతులు ఏర్పాటు చేయాలని వ్యక్తం చేస్తున్నారు.

# సర్కారు వైద్యం...కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఇదేనా..?

**అంతా మా ఇష్టం... మమ్మల్ని అడిగే వారే లేరు**
**సమయపాలన పాటించని వైద్య సిబ్బంది..**
**పేరుకే 30 పడకల దావఖాన..?**




అక్షర విజేత వీపనగండ్ల:

అంతా మా ఇష్టం...! మమ్మల్ని అడిగే వారే లేరు... అనే విధంగా వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి 30 పడకల దావఖానలో పనిచేస్తున్నటువంటి వైద్య సిబ్బంది పరిస్థితి ఆ విధంగా నెలకొన్నది.సమయపాలన పాటించకపోవడంతో దావఖానకు వచ్చే రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.24 గంటలు విధులు చేయాల్సినటువంటి వైద్య సిబ్బంది ఇష్టం వచ్చిన తీరుగా ఉదయాన్నే ఎవరికి నచ్చినట్లు వాళ్లు వెళ్ళిపోతున్నారు. విధుల్లో 24 గంటలు ఇద్దరు ఉండాల్సినటువంటి వైద్యులు ఒక్కొక్కరు ఉంటూ రోగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల ప్రజలు చెప్పుకొస్తున్నారు.సర్కార్



వైద్యం కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్యం అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో అమలు పరచడంలో ఆసుపత్రి సిబ్బంది నీరుగారుస్తున్నారు.పేదలకు ఎల్లప్పుడూ సరైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రాలలో 30 పడకల దావఖానాలు మరియు 100 పడకల దావఖానాలను ఏర్పాటు చేస్తుంది.కానీ కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పేదలు ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా రోగులకు స్టాఫ్ నర్స్ లు వైద్యం చేయకుండా అందులో పని చేసినటువంటి కార్మికులతో సెలాన్ బాటిల్లు, ఇంజక్షన్లు వారితో చేయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అదేవిధంగా వైద్య సిబ్బంది విధులకు రాకుండానే విధుల్లో పనిచేస్తున్న వారితో హాజరు వేయించుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి వెన్నుపోటు దారులుగా తరస్థాయికి చేరుతున్నారు.ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్లనే కిందిస్థాయి వైద్య సిబ్బంది సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చిన సమయానికి వెళుతున్నారని మండల ప్రజలు చెప్పుకొస్తున్నారు. కాబట్టి జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి 30 పడకల దావకానను పర్యవేక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి శిక్షణా కార్యక్రమాలు



అక్షర విజేత, మోర్తాడ్.

మహిళా సంఘాలను భలోపేతం చేయాలన్న సదుద్దేశంతో గ్రామ సమాఖ్య పాలకవర్గ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని ఏపిఎం కుంట గంగాధర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శిక్షణ కార్యక్రమానికి నిర్వహించి మాట్లాడారు. ఈ శిక్షణ కు 29 గ్రామ సమాఖ్యల పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సామాజిక కార్యకర్తల పేరుతో సి.ఆర్.పి లను ఎంపిక చేసి వారికి హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి నాణ్యమైన శిక్షణను అందించాలని పెద్దపల్లి జిల్లాకు చెందిన అంజలి మరియు లత అనే ఇద్దరు మహిళా సంఘాల సీనియర్ సభ్యులు సి ఆర్ పి లుగా శిక్షణ ఇవ్వడానికి వచ్చారని తెలిపారు. అనంతరం పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ మహిళా సంఘ సభ్యులు అంజలి లత మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ మహిళా సంఘాల్లో చేరాలని ఆర్థిక స్వయం సాధికారత సాధించేందుకు మహిళా సంఘాలను వినియోగించుకోవాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కుటుంబం యొక్క ఆదాయం పెంచుకోవాలని అలా ప్రతి ఒక్క మహిళా పేదరికంలోంచి బయటకు వచ్చి సాధికారత దిశగా పయనించాలని సూచించారు. ఈ దిశగా గ్రామ సమాఖ్య పాలకవర్గ బాధ్యులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీసీలు రవికుమార్ శ్రీనివాస్ నవీన్ భాగ్యలక్ష్మి అలేఖ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు కమల కార్యదర్శి వాసవి కోశాధికారి రోజా రాణి, సిబ్బంది ధనలక్ష్మి అనసూయ సత్తెమ్మ పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన ఊరుకొండ చంద్రిక



అక్షర విజేత ఖమ్మం:-

ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి దొబ్బల సౌజన్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు సునీత రావు చేతుల మీదగా జిల్లా మహిళా కాంగ్రెస్ ఉప అధ్యక్షురాలుగా ఎన్నికైన ఊరుకొండ చంద్రిక.జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా తన ఎన్నికకు సహకరించినందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి. బట్టి విక్రమార్కకి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డికి మరియు జిల్లా ఇంచార్జీ మంత్రి వాకిటి శ్రీహరి కి ధన్యవాదాలు తెలియజేసిన ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చంద్రిక.

## ఆర్మూర్ డివిజన్లో 12,792 దరఖాస్తులు: ఆర్డీఓ రాజాగౌడ్

అక్షర విజేత: ఆర్మూర్

ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో సదస్సులు నిర్వహించినట్లు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరి ల తో మాట్లాడారు. నిన్నటి వరకు ఆర్మూర్ డివిజన్ పరిధిలోని 154 రెవెన్యూ గ్రామాలలో సుమారుగా 12,792 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇవాళ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. సమస్య పరిష్కారం కోసం తమవంతుగా కృషి చేస్తామన్నారు.

## ఆర్మూర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కి వినతి పత్రం



అక్షర విజేత: ఆర్మూర్

ఆర్మూర్ పట్టణంలో రోజురోజుకు కొత్త వాహనాలు పెరుగుతున్నందువలన ట్రాఫిక్ సమస్య పెరిగిందని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్మూర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకటేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు సిపిఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్యలు మాట్లాడుతూ ఆర్మూరు పట్టణంలో రోజురోజుకు కొత్తా వాహనాలు పెరుగుతున్నాయనిఆర్మూర్ పాత బస్టాండ్ నుంచి మామిడిపల్లి చౌరస్తా వరకు ట్రాఫిక్ బాగా పెరిగిపోయిందని అన్నారు కొత్త బస్టాండ్వద్ద ప్రయాణికులు ఆటోలు దిగుతున్న సందర్భంగా ట్రాఫిక్ పెరుగుతోందని అన్నారు. ట్రాఫిక్ పోలీసులను అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఒక రు,బస్టాండ్ దగ్గర ఒకరు, మామిడిపల్లి చౌరస్తా దగ్గర ఒకరిని, పెట్టాలని అన్నారు.స్కూలు ప్రారంభమైనందువల్ల డివిజన్లోని ప్రజలంతా ఆర్మూర్ కు మార్కెటు చేయటానికి వస్తుంటారు పోతుంటారు ప్రయాణికుల సంఖ్య పెరిగినందువల్ల ట్రాఫిక్ నియంత్రణ చేయాలని అన్నారు.ఆర్మూర్ మార్కెట్ లో ప్రతి బుధవారం జరుగుతున్నప్పటికీ వాహనాలు వెళ్ళటం వల్ల మార్కెట్లో ట్రాఫిక్ సమస్య బాగా పెరుగుతున్నందువల్ల మున్సిపల్ కార్యాలయం ముందు భారీకేట్లు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.వెంటనే ఏసీపి ట్రాఫిక్ నియంత్రణ కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఆర్మూర్ పట్టణంతోపాటు రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి పోలీస్ల సంఖ్య పెంచాలని పోలీస్ కమిషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లాలని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నవీన్, కుల్దీప్ శర్మ సూరి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ క్రాంతి కుమార్ను సత్కరించిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం జిల్లాలో యూత్ కాంగ్రెస్ విస్తరణ, బలోపేతానికి విశేష కృషి చేసినందుకు యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ కె. క్రాంతి కుమార్ ను తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి శుక్రవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సత్కరించారు. యూత్ కాంగ్రెస్ చేపట్టిన ఆన్ లైన్ పోర్టల్ విధానంలో ప్రత్యేకత చాటడంలో క్రాంతి కుమార్ ముందంజలో నిలిచారు. ఈ సందర్భంగా.. జెక్కిడి శివ చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్ చార్జ్ దీపక్ ప్రజ్ఞా ప్రత్యేకంగా సత్కరించారు. భవిష్యత్తులోనూ.. మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## నందిపేట్ మండలం వెల్మల్ గ్రామలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అక్షర విజేత: నందిపేట్

ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్మల్ గోపి , మాజీ సర్పంచ్ మచ్చర్ల గంగామణి , నాయకులు మచ్చర్ల గంగారం , రాజేంద్ర , సురేష్ , మల్లేష్ , ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

